## వారధి సంక్రాంతి పోటీల్లో యనమదల రమేష్ కు 3 బహుమతులు



**హనుమాన్ జంక్షన్,జనవరి 19 (వార్తాప్రభ) :** మీర్జాపురం వారధి సంక్రాంతి సంబరాలు లో భాగంగా జరిగిన దేశీయ గోజాతి మరియు గేదె జాతి పశువుల అందాల పోటీలు లో హనుమాన్ జంక్షన్ కు చెందిన యనమదల రమేష్ 3 బహుమతులు సాధించారు. వారధి సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఏలూరు జిల్లా పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పశువుల అందాలు మరియు పాల పోటీలు పశుపోషణ మూడు విభాగాల్లోనూ బహుమతులు సాధించారు. యనమదల రమేష్ గేదె దూడల అందాల పోటీలో ప్రథమ బహుమతి, పశుపోషణ లో ప్రొత్సాహక బహుమతి, పాల పోటీల్లో తృతీయ బహుమతి సాధించారు. సంక్రాంతి సంబరాల్లో సంస్కృతి సంప్రదాయం లో భాగంగా ముగ్గుల పోటీలు పశువుల పోటీలు కబడ్డీ పోటీలు నిర్వహించి విజేతలకు ప్రథమ బహుమతిగా 25,000 వేల రూపాయలు నగదు బహుమతి, ద్వితీయ బహుమతి గా 15,000, వేల రూపాయలు నగదు బహుమతి, తృతీయ బహుమతి గా 10,000, వేల రూపాయలు నగదు బహుమతి అందించారు. ఈ మేరకు నగదు బహుమతులను విజేతలకు ఆదివారం రాష్ట్ర గృహనిర్మాణ సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చేతులమీదుగా అందజేశారు.

## దివంగత ఎన్టీఆర్ పిలుపే ఒక ప్రభంజనం

-ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు



**విస్సన్నపేట,జనవరి 19 (వార్తాప్రభ) :** ప్రజల కోసం ప్రగతి కోసం తెలుగుదేశం, తెలుగుదేశం పార్టీ పిలుస్తోంది రా కదలిరా రారా అనే నినాదంలతో ప్రజల హృదయాలను తాకే వాక్ పటిమతో తెలుగుదేశం పార్టీని స్థాపించిన తెలుగువారి అభిమాన నటుడు ఎన్టీఆర్ అని ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు అన్నారు. నేడు ఆయన మన మధ్య లేకపోయినా దుర్భిక్షకమైన విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు డాక్టర్ నందమూరి తారక రామారావు తన 60 వ పుట్టిన రోజున ప్రజాసేవ చేయడానికి ఆసక్తిని వ్యక్తం చేయటం 1982 మార్చి 29వ తేదీన హైదరాబాదులో ప్రతిపాదిత పార్టీ ఉత్సాహభరితమైన మద్దతుదారులు మరియు మీడియా ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఎన్టీఆర్ టిడిపి పార్టీ ప్రారంభాన్ని ప్రకటించడం జరిగింది మే 1982 మహానాడు అనే పార్టీ జనరల్ బాడీ సమావేశం తర్వాత ఎన్నికలకు చాలా నెలల దూరంలో ఉన్నప్పటికీ ప్రజలకు తన లక్ష్యాన్ని చెప్పటానికి ఆయన రోడ్డుపైకి తన చైతన్య రథం పై రాష్ట్రం లోని ప్రచారం కొరకు 1950 నాటి సవరించిన షవర్లెట్ వ్యాన్ ని ఉపయోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిబాబు తో పాటు గరిమెళ్ళ భాస్కరరావు, అన్న బాబు చెన్నారావు వల్లభనేని వెంకటేశ్వరరావు తుమ్మలపల్లి అనిల్ తదితరులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు.

## సేవా తత్పరులకు పట్టాభిషేకం



**విస్సన్నపేట,జనవరి 19 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని పలు విభాగాలలో సేవలందిస్తున్న రాజకీయ విద్య వైద్య ఆరోగ్య పశు సంవర్ధక పంచాయతీరాజ్ అగ్రికల్చర్ సచివాలయ ఉద్యోగులకు వస్త్రాలు అందించి ఘన సన్మానాలు చేయనున్నట్లు ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు టిడిపి సీనియర్ లీడర్ గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు (బుద్ధయ్య ) మీడియా సమావేశంలో తెలియజేశారు. గ్రామంలో సామాజిక వర్గాల వారీగా పెద్దలకు, పాస్టర్లకు ఆలయ పూజారులకు చర్చిపెద్ద వారికి, వివాహ శుభ అశుభ కార్యక్రమాలకు షామియానా, గ్రామంలో సమాచారం అందించే దండోరా, గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు సచివాలయ ఉద్యోగులకు గురుకుల పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ కు సముచిత మెగా గోటేటి సన్మాన కార్యక్రమంలో సమాన గౌరవం అందించనున్నట్లు బుద్ధయ్య తెలియజేశారు.

## ఆశీస్సులు అందించిన టిడిపి పెద్దలు



**విస్సన్నపేట,జనవరి 19 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని తాతకుంట్ల గ్రామానికి చెందిన గుంట్రు యాలాద్రి కుమార్తె మరియు కుమారుడు నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమంలో ఎన్నారై వల్లభనేని గిరిబాబు తెలుగు యువత జిల్లా కార్యనిర్వాహణ కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్ తదితరులు చిరంజీవులకు తమ ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆకుల సత్యనారాయణ, ధుమ్మలపాటి సాంబశివరావు,వడ్లమూడి చంటి, కాకర్ల అప్పారావు, కోలేటి రంగారావు, షరీఫ్, రాంబాబు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జంక్షన్ ఎస్ ఐ 2 గా లంక సత్య కళ



**హనుమాన్ జంక్షన్,జనవరి 19 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా లంక సత్య కళ పదవీ బాధ్యతలు చేపట్టారు. 2024-25 బ్యాచ్ కు చెందిన సత్యకళ కృష్ణాజిల్లా పామర్రు పోలీస్ స్టేషన్ లో ట్రైనింగ్ అయ్యారు.సత్యకళ స్వగ్రామం కాకినాడ దగ్గర మర్లపాలెమ్ గ్రామం.ఈ సందర్భంగా సత్యకళ ను పలువురు అభినందించారు .

# రంగుల ఉత్సవానికి తరలివెళ్లిన వీరమ్మతల్లి

● ఈ నెల 28 నుండి ఉయ్యూరులో ప్రారంభం కానున్న తిరునాళ్ళు ● రెండేళ్లకు ఒకసారి అమ్మవారికి రంగుల మహోత్సవం

**ఉయ్యూరు,జనవరి 19 (వార్తాప్రభ) :** తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధి పొందిన శ్రీ పారుపూడి కనక చింతయ్యవీరమ్మతల్లి తిరునాళ్ళ కు ఆలయ పరివారం సోమవారం శ్రీకారం చుట్టారు. జనవరి 28 నుండి ఉయ్యూరు లో పారుపూడి కనకచింతయ్య వీరమ్మతల్లి తిరునాళ్ళు ప్రారంభం కానున్న నేపథ్యంలో అమ్మవారి రంగుల వేడుక సోమవారం ఆరంభమైంది. వందల సంవత్సరాల ఆనవాయితీ ప్రకారం తిరునాళ్ల ప్రారంభానికి ముందు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి అమ్మవారి విగ్రహానికి రంగుల పోత పోయడం జరుగుతుంది. మచిలీపట్నంలోని ఓ కుటుంబం వారసత్వంగా అమ్మవారికి రంగుల పోత వేయటం చేస్తున్నారు.ఈ ఏడాది తిరునాళ్ళ సందర్భంగా వీరమ్మ తల్లి సంబరం కోసం ముస్తాబు చేసేందుకు స్థానిక రావిచెట్టు రోడ్ లోని మెట్టినింటిలో సోమవారం ఉదయం పూజలు నిర్వహించి పల్లకిలో మచిలీపట్నం ఊరేగింపుగా తీసుకు వెళ్లారు. పారుపూడి వంశస్థులు,వారు అనుబంధ భక్త కుటుంబాలకు చెందిన యువకులు పల్లకిలో ఉంచిన అమ్మవారిని విగ్రహాన్ని భుజాలపై మోసుకుంటూ కాలినడకన బందరు తీసుకు వెళ్లారు. కాళ్ళకు చెప్పులు లేకుండా నడకతో ఎంతో భక్తి శ్రద్ధలతో వీరమ్మతల్లి పల్లకిని భుజాలపై మోసుకుంటూ తీసుకువెళ్లారు. అమ్మ వారి వారి పల్లకి మోస్తే మంచి జరుగుతుందని భక్తిభావంతో యువకులు పోటీపడుతూ దాదాపు ముప్పై ఐదుకిలోమీటర్ల మేర దూరం వరకు పల్లకిని భుజాలపై మోసుకుంటూ తరలివెళ్లారు. దారి పొడుగునా



భక్తులు స్వాగతం పలుకుతూ వీరమ్మతల్లికి కర్పూర నీరాజనాలు సమర్పించారు. వీరమ్మతల్లి విగ్రహాన్ని మచిలీపట్నంలో పూత వేసే వారి ఇంట అప్పగించిన అనంతరం తిరిగి వారు తిరిగి రావడం జరుగుతుంది. విగ్రహానికి రంగులపూత పూర్తయిన తర్వాత మచిలీపట్నం నుండి ఇదే విధంగా ఉయ్యూరు తీసుకువచ్చి తిరునాళ్ళ సంబరానికి సిద్ధం చేస్తారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో శ్రీ పారుపూడి కనక చింతయ్య వీరమ్మతల్లి ఆలయ కమిటీ పెద్దలు,నిర్వాహక ప్రతినిధులు పాల్గొన్నారు.జనవరి 28 నుండి పదిహేను రోజులు పాటు ఉయ్యూరులో అంగరంగ వైభవంగా జరగనున్న తిరునాళ్ళు.

# ఆర్ టి సి బస్సు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి







**జి.కొండూరు,జనవరి 19 (వార్తాప్రభ) :** ఆర్ టి సి బస్సు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, జి.కొండూరు గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జి. కొండూరు గ్రామంలోని బిఎస్ఎన్ఎల్ టవర్ సమీపంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి (35) జి.కొండూరు నుంచి మైలవరం వైపు వెళ్లే ఆర్ అండ్ బి రహదారిపై ఓ గుర్తు తెలియని వ్యక్తి షర్టు(చొక్కా) లేకుండా షాటు తో వెళుతున్నాడు.అదే సమయంలో మైలవరం నుంచి ఇబ్రహీంపట్నం వెళుతున్న ఆర్ టి సి (350) బస్సు గుర్తు తెలియని వ్యక్తిని ఢీకొట్టింది. దీంతో బస్సు కింద పడిపోయి ఆ వ్యక్తి తీవ్ర రక్త గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతి చెందిన వ్యక్తి ఎవరో తెలియక పోవడంతో మృతదేహాన్ని మైలవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన వ్యక్తిని గుర్తించేందుకు మూడు రోజులపాటు మార్చురీలో ఉంచటం జరుగుతుందని జి.కొండూరు పోలీసులు వెల్లడించారు. ఎస్ఐ సతీష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సమస్యల రహిత కాకినాడ నగర నిర్మాణానికి ప్రజల సహకారం అవసరం

-నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ



**కాకినాడ,జనవరి 19 (వార్తాప్రభ) :** కాకినాడ నగరాన్ని సమస్యల రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని కాకినాడ నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ పేర్కొన్నారు. ఆయన కాకినాడ నగరంలోని 9వ డివిజన్ పల్లంరాజు నగర్లో పవన్ గార్డెన్స్ ప్రాంతాన్ని సందర్శించారు. ఆ ప్రాంతంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం పరిసరాలు, పార్కులు, అలాగే ఆ ప్రాంతంలోని పారిశుద్ధ్య నిర్వహణ పనులను ఆయన పరిశీలించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో డ్రైనేజీపై ఏర్పాటు చేసిన రాళ్లు శిధిలావస్థకు చేరుకున్నాయని గుర్తించిన ఇంచార్జి కమిషనర్, వాటి స్థానంలో వెంటనే కొత్త రాళ్లు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. కాలనీ వాసులు ముందుకు వచ్చి తమ ప్రాంతాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని, ప్రజలు చొరవ చూపినప్పుడే సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు. అనంతరం స్థానికులను పలకరించి పారిశుద్ధ్య నిర్వహణ పనులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ కాకినాడ నగరాన్ని సమస్యల రహిత నగరంగా, క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రజలు నగరపాలక సంస్థ అధికారులకు పూర్తి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. నగర అభివృద్ధిలో ప్రజలు కూడా భాగస్వాములుగా మారాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్, శానిటేషన్ సూపర్వైజర్ నాయుడు, ఏఈ రత్నమాల, శానిటేషన్ ఇన్స్పెక్టర్ సుదర్శన్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

● రైతుల ఖాతాల్లో రూ 13,46,241/-వడ్డీ రాయితీ జమ..



**కోడూరు, జనవరి 19 (వార్తాప్రభ) :** రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం వడ్డీ రాయితీ జమ చేసిందని కోడూరు పిఏసిఎస్ అధ్యక్షులు పూత బోయిన కరుణకుమార్ అన్నారు. కోడూరు పిఏసిఎస్ లో రుణాలు పొందిన రైతు లకు 2023 - 2024 సంవత్సరానికి సంబంధించి మూడు శాతం వడ్డీ రాయితీ నగదు 13,46,241/- రూపాయలు రైతుల ఖాతాల్లో సోమవారం ప్రభుత్వం జమ చేయడం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పూతబోయన శ్రీనివాసరావు,మల్లా వెంకటేశ్వరరావు, సొసైటీ సీఈవో అరజా నగరాయలు పాల్గొన్నారు.

## వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా విశేష పూజలు



**నందిగామ,జనవరి 19 (వార్తాప్రభ) :** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి "ఆత్మార్పణ దినోత్సవం" పురస్కరించుకొని నేడు శ్రీ చక్ర మందిరము నందు అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు జరుగున్నాయని ఆలయ కమిటీ అధ్యక్షులు చవట నాగేశ్వరరావు సోమవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఉదయం ఐదు గంటల 30 నిమిషాలకు సుప్రభాత సేవ, ఏడు గంటలకు ప్రాతః కాలార్చన మొదలుకుని దేవతల బావి నుండి సేకరించిన పవిత్ర జలం తో అమ్మవారికి అష్టోత్తర శత కలశారాధన తో పాటుగా తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నాగేశ్వరావు తెలియజేశారు.ఈ విశేష పూజా కార్యక్రమాలతో పాటు సాయంత్రం నిప్పుల గుండంలో భక్తులు నడుచుట కార్యక్రమం ఉంటుందని నాగేశ్వరావు ప్రకటనలో పేర్కొన్నారు. అమ్మవారి ఆత్మార్పణ విశేష పూజ కార్యక్రమాలలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని అధ్యక్షులు చవట నాగేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు ప్రకటనలో కోరారు

# కుటుంబాల ఆర్థిక భద్రతకు టర్మ్ ఇన్సూరెన్స్ పునాది

Sabse Pehle Life Insurance

**విజయవాడ,జనవరి 19 (వార్తాప్రభ) :** భారతదేశం వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ కీలకమైన ఆర్థిక భద్రతను అందిస్తుందని, కుటుంబాన్ని పోషించే వ్యక్తి దురదృష్టవశాత్తు అకాల మరణం చెందినప్పుడు వారిపై ఆధారపడిన వారి ఆర్థిక అవసరాలు తీర్చడం ద్వారా వారు సురక్షిత జీవనం గడిపేలా చూస్తుందని ఇన్సూరెన్స్ అవేర్నెస్ కమిటీ (ఐఏసీ లైఫ్) సభ్యులు తెలిపారు. ఈ మేరకు జీవిత బీమాపై ఐఏసీ ఆధ్వర్యం లో నిర్వహించిన అవగాహనా సదస్సులో వారు మాట్లాడుతూ టర్మ్? ఇన్సూరెన్స్ ఎందుకు అనుకునే వారు, తక్కువ ప్రీమియంలతో అధిక జీవిత బీమా కవరేజీని టర్మ్ ఇన్సూరెన్స్ అందిస్తుందని, వ్యక్తి లేని సమయంలో వారి ప్రియమైన వారి ఆర్థిక భవితను పదిలంగా ఉంచే ఒక సాధనమిదని గుర్తించాలన్నారు. సరైన కవరేజీ & వ్యవధిని నిర్ధారించుకోవాలని చెప్పారు. సరైన టర్మ్ ఇన్సూరెన్స్ కవర్ ఎంచుకునేందుకు ప్రస్తుత ఖర్చులు, అప్పులు, భవిష్యత్ బాధ్యతలు మదింపు చేయడం అవసరం అని, వార్షిక ఆదాయానికి 10 నుంచి 15 రెట్లు ఉండే కవరేజీ ఎంచుకోవడమన్నది సాధారణ సూత్రం అన్నారు. బాకీలు, భవిష్యత్‌లో తలెత్తే బాధ్యతలు, హోమ్ లోన్స్, ఎడ్యుకేషన్ లోన్లు, వ్యక్తిగత రుణాలు, ఆధారపడిన వారి అవసరాలు, చదువు, వివాహం, ఆరోగ్యం, జీవనశైలి ఖర్చులు, పాలసీ వ్యవధిని ఎంచుకునేటప్పుడు పెరుగుతున్న ఖర్చులను పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతానికి ఒక వ్యక్తికి కుటుంబం లేకపోయినా, కుటుంబాన్ని ప్రారంభించేటప్పుడు వైద్యం, చదువుల ఖర్చులు పెరుగుతాయి కాబట్టి ప్రేమించే వ్యక్తుల అవసరాలకు తగిన ఆర్థిక భద్రత అవసరమవుతుందన్నారు. జీవిత బీమా అవసరాలు పై ఎప్పటికప్పుడు ఇన్సూరెన్స్ అవేర్నెస్ కమిటీ (ఐఏసీ లైఫ్) సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యవధి అన్నది సాధారణంగా పనిచేసే వయస్సు అంటే 60 నుంచి 65 సంవత్సరాల వరకు కవరయ్యేలా ఉండాలని, ఆరోగ్యంగా ఉండి మరింత కాలం పని చేయాలనుకుంటే అధిక వ్యవధిని ఎంచుకోవచ్చు అన్నారు. రిటర్న్ ఆఫ్ ప్రీమియం వర్సెస్ ప్యూర్ టర్మ్ ప్లాన్ అనే విషయాలపై అవగాహనతో ప్లాన్ ఎంచుకోవాలని సూచించారు. పెరుగుతున్న బాధ్యతల కారణంగా ఆధారపడిన వారి ఆర్థిక శ్రేయస్సు పదిలపరుస్తూ ఎటువంటి ఆటంకాలు లేకుండా ముందుకు సాగేలా టర్మ్ ఇన్సూరెన్స్ చూస్తుందన్నారు. కుటుంబ భవిష్యత్తు సురక్షితంగా ఉండటం కోసం టర్మ్ ఇన్సూరెన్స్ వెంటనే తీసుకోవడం ఉత్తమమని చెప్పారు.

## ఎదురుగా వస్తున్న స్కూటీని ఢీ కొట్టిన లారీ

● ముగ్గురికి తీవ్ర గాయాలు

● ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తల్లి మృతి





**జి.కొండూరు,జనవరి 19 (వార్తాప్రభ) :** కారును లారీ ఓవర్టేక్ చేసే క్రమంలో ఎదురుగా వస్తున్న స్కూటీని ఢీకొట్టడంతో స్కూటీపై ఉన్న భార్యభర్తలు వారి కుమార్తెకు తీవ్ర గాయాలైన ఘటన ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం,జి.కొండూరు గ్రామంలోని 30వ జాతీయ రహదారి బైపాస్ పై సోమవారం ఉదయం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎన్టీఆర్ జిల్లా మైలవరం గ్రామానికి మల్లెల జమలేశ్వరరావు అతని భార్య నాగలక్ష్మి వారి కుమార్తె నీరజ లు స్కూటి పై కొండపల్లి రైల్వే స్టేషన్ కు వెళుతున్నారు.నీరజ హైదరాబాదులో ఉద్యోగం చేస్తుంది.కుమార్తె ను హైదరాబాద్ పంపించేందుకు జమలేశ్వరరావు, నాగలక్ష్మీ దంపతులు స్కూటీ పై ఎక్కించుకొని కొండపల్లి రైల్వే స్టేషన్ కు బయలుదేరారు. జి.కొండూరు బైపాస్ మీదుగా కొండపల్లి వెళ్తుండగా అదే సమయంలో ఇబ్రహీంపట్నం నుంచి మైలవరం వైపు వెళుతున్న లారీ (AP16 TY 6378) కారు ను ఓవర్టేక్ చేస్తున్న క్రమంలో కుడి వైపు ఎదురుగా వస్తున్న స్కూటీ ని ఢీకొట్టింది.దీంతో స్కూటీ పై ఉన్న జమలేశ్వర రావు, నాగలక్ష్మి దంపతులు వారి కుమార్తె నీరజ ఎగిరి పక్కనే ఉన్న పొలంలో పడిపోయారు. ఈ ప్రమాదంలో జమలేశ్వరరావు కి కుడి చెయ్యి, అతని భార్య నాగలక్ష్మి కి రెండు కాళ్లు విరగగా నీరజ కు రెండు కాళ్లకు తీవ్ర రక్త గాయాలు అయ్యాయి.సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముగ్గురిని విజయవాడ హాస్పిటల్ కి తరలించారు.

**నాగలక్ష్మి మృతి:** విజయవాడ ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మల్లెల జమలేశ్వరరావు భార్య నాగలక్ష్మి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆమె కుమార్తె నీరజ పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు సమాచారం

## డాబా శీనును పరామర్శించిన తెలుగు తమ్ముళ్లు



**విసన్నపేట,జనవరి 19 (వార్తాప్రభ) :** సంక్రాంతి సంబరాలను నవ్యాంధ్రలో నెంబర్ వన్ స్థాయిలో నిర్వహించే లక్ష్యంగా రేయనకా పగలనకా చలి గాలులు సైతం లెక్కచేయకుండా భారీ ఎత్తున సంక్రాంతి సంబరాలను నభూతో నభవిష్యతి అన్న చందంగా విస్సన్నపేట మండలం తాతకుంట్ల గ్రామంలో భారీ సెట్టింగ్ లతో నెక్కలపు శ్రీనివాసరావు అలియాస్ ధాబా శ్రీను నిర్వహించడం జరిగింది. ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపిన ఆయన సంక్రాంతి సంబరాలలో మంచి పేరుతో విజయం సాధించిన ఆరోగ్యం సహకరించక పోవడంతో ఉన్నత వైద్యం పొందడం జరిగింది. ఆయన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు, తిరువూరు ఏఎంసి వైస్ చైర్మన్ కుక్కడపు వెంకట నాగేశ్వరరావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అనుమోలు శివ బాజీ, తిరువూరు ఏఎంసి డైరెక్టర్ పల్లెపాం రాంబాబు, నెక్కలపు నాని తదితరులు పరామర్శించారు.

## వీరవల్లి పోలీస్ స్టేషన్ ఎస్ ఐ గా సత్యం సురేష్



**హనుమాన్ జంక్షన్,జనవరి 19 (వార్తాప్రభ) :** గన్నవరం డివిజన్ హనుమాన్ జంక్షన్ సర్కిల్ లోని వీరవల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా సత్యం సురేష్ సోమవారం సాయంత్రం పదవీ బాధ్యతలు చేపట్టారు. 2024-25 బ్యాచ్ కు చెందిన సురేష్ అనంతపురం లో ట్రైనింగ్ అనంతరం కృష్ణాజిల్లా కంకిపాడు పోలీస్ స్టేషన్ లో ట్రైనీ ఎస్ ఐ గా పనిచేశారు.సురేష్ స్వగ్రామం రాజమండ్రి దగ్గర సీతానగరం.పదవీ బాధ్యతలు స్వీకరించిన సురేష్ సాంప్రదాయం ప్రకారం హనుమాన్ జంక్షన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. రమేష్ ను కలుసుకున్నారు.గత సంవత్సరంన్నర కాలంగా పనిచేసిన ఎస్ ఐ ఎం. శ్రీనివాస్ గన్నవరం బదిలీ అయ్యారు.

## ఈ నెల 22 నుంచి యువజన మార్పిడి కార్యక్రమంలో పాల్గొనున్న యల్.బి.ఆర్.సి.ఈ విద్యార్థులు



**మైలవరం,జనవరి 19 (వార్తాప్రభ) :** కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మై భారత్ (వీ ది ప్యూపుల్) కార్యక్రమంలో భాగంగా ఈ నెల 22 వ తేదీ నుంచి 26 వ తేదీ వరకు కేరళ రాష్ట్రంలోని ఎర్నాకులంలో జరగనున్న యువజన మార్పిడి కార్యక్రమంలో మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ .ఎస్ .ఎస్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. అప్పారావు సోమవారం తెలిపారు.ఈ కార్యక్రమంలో యల్.బి.ఆర్.సి.ఈ ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు 5 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని కేరళ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు, భాష, సామాజిక జీవన విధానం గురించి అవగాహన పొందుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి భావన, భిన్నత్వం లో ఏకత్వం అనే ఆలోచన మరింత బలపడిందని, ఇలాంటి కార్యక్రమాలు యువత ను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని కళాశాల ప్రిన్సిపాల్ డా. అప్పారావు తెలిపారు.వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన యువతతో పరస్పర సంభాషణలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వర్క్?షాపులు, చర్చా వేదికల ద్వారా జాతీయ ఐక్యత, సామాజిక బాధ్యత మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందించు కోనున్నారనీ, కేరళలోని చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యత గల ప్రాంతాలను సందర్శించి, రాష్ట్ర అభివృద్ధి నమూనాలు, పర్యావరణ పరిరక్షణ చర్యలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమాల అమలు విధానాలపై అవగాహన పొందుతారని కళాశాల ఎన్ .ఎస్ ఎస్ .ప్రోగ్రాం ఆఫీసర్ డా.బి.శివ హరి ప్రసాద్ గారు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా సత్తా చాటుదాం!!

● కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ వైభవం తిరిగి సాధిద్దాం ● మాజీ ఎమ్మెల్యే చందర్ చరిష్మాతో మేయర్ పీఠం మనదే ● 13వ డివిజన్ గెలుపును "తెలంగాణబాపు"కు గిఫ్టుగా ఇద్దాం ● బీఆర్ఎస్ నాయకులు, కార్పోరేటర్ అభ్యర్థి కటుకు స్వాతి ప్రవీణ్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 19 (వార్తాప్రభ ప్రతినిధి)** రాబోయే మున్సిపల్ ఎన్నికల సమరంలో భారత్ రాష్ట్ర సమితి జయకేతనం ఎగురవేయడమే లక్ష్యంగా కదలాలని 13వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి కటుకు ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం 13వ డివిజన్ పరిధిలో రామగుండం మాజీ ఎమ్మెల్యే, జిల్లా ఆ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ సమక్షంలో స్వచ్ఛంద సేవకులు కటుకు ప్రవీణ్ గులాబీ కండువా కప్పుకొని పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. పార్టీలో చేరిన అనంతరం నాయకులు ప్రవీణ్ మాట్లాడుతూ....... కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ వైభవం తిరిగి సాధిద్దాం అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే చందర్ చరిష్మాతో మేయర్ పీఠం మనదే అని ఆశాభావం వ్యక్తం చేశారు. 13వ డివిజన్ గెలుపును "తెలంగాణబాపు"కు గిఫ్టుగా ఇద్దాం అని డివిజన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తొమ్మిదిన్నరేళ్లలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి అని అన్నారు. తెలంగాణ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయి, ఆ నమ్మకమే మనల్ని గెలిపిస్తుంది" అని ధీమా వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ రామగుండం నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులు, ఆయనకున్న ప్రజాదరణ మనకు కొండంత అండ అని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు చందర్ కటుకు స్వాతి బిఆర్ఎస్ అభ్యర్థి అని ప్రకటన చేయడం కొస మెరుపు.

# రక్త దానానికి యువత ముందుకు రావాలి

తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా





**హైదరాబాద్ : జనవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రక్త దానానికి యువత ముందుకు రా వాలని తెలంగాణ అగర్వా ల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా పిలుపు నిచ్చారు. అగర్వాల్ సమాజ్ అత్తాపూర్ శాఖ ఆధ్వర్యంలో బీబీఆర్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో, శ్రీ విద్యా నికేతన్ స్కూల్ సహకారంతో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాఖ అధ్యక్షులు సత్యనారాయణ జీ ఫోగ్లా, ఉపాధ్యక్షులు నందా అగ్రవాల్, మంత్రి అశోక్ జాలన్, సహమంత్రి అంకుర్ బంసల్, సలహాదారు రామావతార్ గుప్తా, మనోజ్ గోయల్, మనీష్ అగ్రవాల్, సభ్యులు హనుమాన్ ప్రసాద్ భాల్వాలే, సంజయ్ గోయల్ భాల్వాలే, సభ్యులు అభిషేక్ అగ్రవాల్, గోవింద్ రాజ్ అగ్రవాల్, లోకేష్ పిట్టి, శ్యామ్ అగ్రవాల్, సురేష్ మోడీ, సునీల్ భూత్, సునీల్ కుమార్ సంఘీ ముందుగా మహారాజ్ శ్రీ అగ్రసేన్ జీకి పూజా అర్చనలు నిర్వహించారు. అనంతరం రక్తదాన కార్యక్రమం ఈ సందర్భంగా అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ గుప్తా , మంత్రి వికాస్ కేశన్ హాజరై, రక్తవీరులైన రక్తదాతలకు కృతజ్ఞతలు తెలుపుతూ రక్తదాన సర్టిఫికెట్లు అందజేశారు. వారు తమ ప్రసంగంలో నేటి ఆరోగ్య సమస్యల కాలంలో రక్తదాన ప్రాముఖ్యతను వివరించి, అత్తాపూర్ శాఖను ప్రశంసిస్తూ ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగ్రవాల్ సమాజ్ తెలంగాణ పూర్వ అధ్యక్షులు మనీష్ అగ్రవాల్, రాకేష్ జాలన్, ఆశిష్ దోచానియా, రాజేంద్ర జాలన్ తదితరులు హాజరయ్యారు. శిబిరంలో మొత్తం 54 యూనిట్ల రక్తం సేకరించారు. రక్తదాతల్లో నారి శక్తి , అభిషేక్ అగ్రవాల్ ప్రయత్నాల వల్ల బెంగాలీ ఫ్రెండ్స్ అసోసియేషన్, బంజారా హిల్స్ నుంచి ప్రత్యేక సహకారం లభించింది. శిబిరం ప్రారంభం నుంచి ముగింపు వరకు జలపాన ఏర్పాట్లు చేయబడ్డాయి. బీబీ ఆర్ బ్లడ్ బ్యాంక్ అత్తాపూర్ శాఖకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రోత్సాహక పత్రం అందజేసింది. శిబిరం ముగింపులో మంత్రి అశోక్ జాలన్ రక్తదాతలు, శ్రమదాతలు, కార్యకర్తలు, సభ్యులు, ఆర్థిక సహకారదాతలకు ధన్యవాదాలు తెలిపారు

# ఏమ్మెల్యే వల్లలా నవీన్ యాదవ్ కి మంత్రి పదవి ఇవ్వాలి

● తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్



**మంచిర్యాల జనవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మంచిర్యాల జిల్లా, భీమారం మండల కేంద్రంలో యాదవ ముద్దుబిడ్డ, బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అన్నా అంటే నేనున్నా అంటూ ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడు చిన్న శ్రీశైలం యాదవ్ అన్న కుమారుడు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ మరియు మంత్రులు ఎమ్మెల్యేలు కలిసి కి మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ డిమాండ్ చేశారు.తెలంగాణలో రాష్ట్ర వ్యాప్తంగా 20% శాతం జనాభా ఉన్న గొల్ల కురుమ లకు మంత్రి పదవి ఇచ్చి తగిన న్యాయం చేయాలని యాదవ సామాజిక వర్గంలో ఒక్క మంత్రి పదవి కూడా లేదనీ, ఏమ్మెల్యే నవీన్ యాదవ్ కి మంత్రి పదవి ఇవ్వాలని మా చెన్నూరు నియోజకవర్గం శాసనసభ్యులు మైనింగ్ శాఖ మరియు కార్మిక శాఖ మంత్రి జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో ఇన్చార్జిగా తీసుకొని బారి మెజారిటీతో నవీన్ యాదవ్ గెలుపుకు కృషి చేసిన మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి కి హృదయపూర్వకంగా కృతజ్ఞత ధన్యవాదములు తెలియచేశారు. అదేవిధంగా మంత్రి పదవి కోసం వివేక్ తన వంతు సహకారాన్ని అందించాలని తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. తమ ఈ డిమాండ్ ని అంగీకరిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల గౌరవ అధ్యక్షులు కొమ్ము లింగన్న యాదవ్, చెన్నూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మిండే మల్లేష్ యాదవ్, భీమవరం మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, మండల నాయకులు ఉపసర్పంచ్ కోలాకిట్టయ్య యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి ధారవేణ తిరుపతి యాదవ్, ఉపాధ్యక్షులు కేశవేణి సత్యనారాయణ యాదవ్, యాదవ సంఘం యూత్ అధ్యక్షులు పుట్ట రాజేందర్ యాదవ్, సంఘం అధ్యక్షులు తువ్వ తిరుపతి యాదవ్ యాదవ్, కొమ్ము కొమరన్న యాదవ్, చవ్వ శివ యాదవ్, మారం మల్లేష్ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో ప్రయాణం మృత్యువుకు ఆహ్వానం!!

● మద్యం సేవించి డ్రైవింగ్ ఒక నేరం ● ఒక కుటుంబానికి తీరని శోకం ● ప్రమాదాల నివారణే లక్ష్యంగా బ్లాక్ స్పాట్స్ గుర్తింపు ● రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 19 (వార్తాప్రభ ప్రతినిధి)** మద్యం మత్తులో ప్రయాణం మృత్యువుకు ఆహ్వానం అని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఈ మేరకు సోమవారం అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రామగుండం మేడిపల్లి సెంటర్ వద్ద ప్రమాదాలు ఎక్కువగా జరిగే 'బ్లాక్ స్పాట్ల ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......మద్యం సేవించి డ్రైవింగ్ ఒక నేరం అని తద్వారా ప్రమాదం జరిగితే ఒక కుటుంబానికి తీరని శోకంగా మిగులుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలని, ప్రతి ప్రయాణం సురక్షితంగా ముగియాలని ఆయన ఆకాంక్షించారు. రోడ్డు ప్రమాదాల వల్ల ప్రాణాలు కోల్పోయిన, అంగవైకల్యం పాలైన వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న ఆర్థిక అలాగే మానసిక వేదనను ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం అంటే కేవలం పోలీసులకు భయపడటం కాదని, అది మన కుటుంబం పట్ల మనకున్న బాధ్యత అని అధికారులు గుర్తుచేశారు. లైన్ క్రమశిక్షణ పాటించడం, సిగ్నల్ జంపింగ్ చేయకపోవడం, మద్యం సేవించకుండా వాహనం నడపడం ద్వారానే సురక్షిత సమాజాన్ని నిర్మించగలమని ఈ అవగాహన కార్యక్రమం ద్వారా పిలుపునిచ్చారు.

# ఆశీర్వదించండి!!

● "కార్పొరేటరుగా గెలిపించండి ● విద్యావేత్త, సమాజ సేవకుడైన నన్ను ఆదరించండి ● డివిజన్ అభివృద్ధి కోసం కష్టపడతా ● మీ ఇంటి మనిషిగా సేవ చేస్తా ● 49వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థిగా విన్నవిస్తున్న ● డాక్టర్ రవికుమార్ నాగండ్ల



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 19 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం నగరపాలక సంస్థ డివిజన్ల రిజర్వేషన్ ప్రక్రియ పూర్తయి, ఎన్నికల నగారా మోగనున్న నేపథ్యంలో ముందస్తు ఎన్నికల ప్రచారంలో భాగంగా 49వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి, ప్రముఖ విద్యావేత్త, సమాజ సేవకులు డాక్టర్ రవికుమార్ నాగండ్ల తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, డివిజన్ సమగ్ర అభివృద్ధికి తనకున్న ప్రణాళికలను వివరిస్తున్నారు. ప్రచారంలో భాగంగా రవికుమార్ మాట్లాడుతూ.. "నేను మీ ఇంటి మనిషిగా, మీ కష్టసుఖాల్లో తోడుండేందుకు వచ్చాను. చదువుకున్న వ్యక్తిగా, విద్యావేత్తగా సమాజంపై నాకు పూర్తి అవగాహన ఉంది. గత కొంతకాలంగా సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువయ్యాను. ఇప్పుడు రాజకీయాల ద్వారా మరింత మెరుగైన సేవలు అందించాలని నిర్ణయించుకున్నాను" అని తెలిపారు. డివిజనులో మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్యం, అందుబాటులో నాయకత్వం తదితర అంశాలు తన లక్ష్యమని తెలిపారు. అమూల్యమైన ఓటును తనకు వేసి గెలిపించాలని ప్రజలను చేతులు జోడించి వేడుకున్నారు.

# ప్రాణం మీది.. బాధ్యత మనందరిది!!

● ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం.. సురక్షితంగా ఇంటికి చేరుదాం ● అవగాహన కోసం "అరైవ్ - అలైవ్ కార్యక్రమం ● నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు ● గోదావరిఖని 1 టౌన్ ఎస్ఐ అనూష





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 19 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రాణం మీది.. బాధ్యత మనందరిది అని గోదావరిఖని 1 టౌన్ ఎస్ఐ అనూష ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ఈ మేరకు సోమవారం గోదావరిఖని జిఎం కార్యాలయం మూలమలుపు వద్ద అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అనూష మాట్లాడుతూ...... వాహనదారుల చిన్నపాటి నిర్లక్ష్యం ప్రాణసంకటంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి అని రాంగ్ పార్కింగ్, ర్యాష్ డ్రైవింగ్, అతివేగం వల్లనే మెజారిటీ ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని మానుకోవాలని సూచించారు. ఆటో డ్రైవర్లు రోడ్డుపై అకస్మాత్తుగా యూ-టర్న్ తీసుకోవడం, సడెన్ బ్రేకులు వేయడం వల్ల వెనుక వచ్చే వాహనదారులకు ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఎస్ఐ గుర్తుచేశారు. వాహనదారులు తమ వెంట ఎల్లప్పుడూ డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్ పత్రాలను ఉంచుకోవాలని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం నేరమని, అటువంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో ఆటల ,పాటల పోటీలను ప్రారంభం

**కామారెడ్డిజనవరి 19. (వార్తాప్రభ ప్రతినిధి**గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఆటల ,పాటల పోటీలను జిల్లా అధ్యక్షులు పున్న రాజేశ్వర్ ప్రారంభించారు . వారికి ప్రధాన కార్యదర్శి ఎం. రాజన్న సహకరించారు. నేటి నుండి ఈనెల 25వ తేదీ వరకు ఈ పోటీలు నిర్వహించబడును. మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యానికి ఆటలు ,పాటలు దోహదపడతాయని అధ్యక్షులు వారు తెలియజేశారు. క్యారం డబుల్ మరియు సింగల్, రమ్మీ కప్, చెస్, యోగ, నడక, షటిల్ డబల్ మరీ సింగిల్స్ పాటల పోటీలు. గెలుపొందిన వారికి గణతంత్ర దినోత్సవం నాడు బహుమతులు అందజేయబడును. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి పురుషోత్తం, టి.రామ్ కిషన్ జి రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## జాతీయ స్థాయి రిఫరీలుగా స్థానిక సెన్సాయ్‌లు!!

రిఫరీ కోర్సులో ఉత్తమ ప్రతిభ చాటిన క్రాంతి, అమృత్ రెడ్ డ్రాగన్ కరాటే అకాడమీకి దక్కిన గౌరవం



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 19 (వార్తాప్రభ ప్రతినిధి)** జాతీయ స్థాయి రిఫరీలుగా స్థానిక సెన్సాయ్‌లు సత్తా చాటారు. రిఫరీ కోర్సులో ఉత్తమ ప్రతిభ చాటి క్రాంతి కుమార్, అమృత్ సాయి పలువురి ప్రశంసలు పొందుతున్నారు. వివరాల్లోనికి వెళితే..... ఈ నెల 18న హైదరాబాద్‌లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో కరాటే ఇండియా ఆర్గనైజేషన్ నిర్వహించిన రిఫరీ కోర్స్ మరియు వరల్డ్ కరాటే ఫెడరేషన్ కాంపిటీషన్ రూల్స్ పరీక్షలో ఒకినావా మార్షల్ ఆర్ట్స్ రెడ్ డ్రాగన్ కరాటే ఇన్స్టిట్యూట్ విద్యార్థులు ఘనవిజయం సాధించారని ప్రకటనలో వివరాలను వెల్లడించారు సీనియర్ కరాటే మాస్టర్ కరాటే మొండయ్య. తెలంగాణలోని 33 జిల్లాల నుండి సుమారు 200 మంది ప్రతినిధులు ఈ పరీక్షకు హాజరుకాగా, రెడ్ డ్రాగన్ కరాటే ఇన్స్టిట్యూట్‌కు చెందిన క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకున్నారు అని తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను రెడ్ డ్రాగన్ కరాటే ఇన్స్టిట్యూట్ ఫౌండర్ హచిదన్ కే. మొండయ్య (ఎయిత్ డాన్), గ్రాండ్ మాస్టర్ ఎస్. శ్రీనివాసన్, తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డో ప్రెసిడెంట్ బి. మహేష్ కుమార్ గౌడ్, సెక్రటరీ మల్యాల రామస్వామి, ట్రెజరర్ మల్లికార్జున్ గౌడ్ తదితరులు అభినందించారు. ఈ విజయం సంస్థకు గర్వకారణమని వారు కొనియాడారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు గొంతు నొక్కడమే

పీసరి కృష్ణారెడ్డి ఆగ్రహం



**దుండిగల్, జనవరి 19, (వార్తాప్రభ) :** బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై జరుగుతున్న దాడులు అత్యంత హేయమైనవని, ఆ దాడులు చూస్తుంటే గుండె చలించిపోతోందని బీజేపీ దుండిగల్ సర్కిల్ అధ్యక్షులు లిపీసరి కృష్ణారెడ్డిలి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడులను ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు.

**లౌకికవాదుల ద్వంద్వ వైఖరిపై విమర్శలు** ఈ సందర్భంగా పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, లౌకికవాదం మాట్లాడే వ్యక్తుల తీరును తీవ్రంగా తప్పుబట్టారు. "భారతదేశంలో మైనారిటీలపై చిన్న సంఘటన జరిగినా భూతద్దంలో చూపిస్తూ రాజకీయాలు చేసే మేధావులు, సెక్యులర్ వాదులు.. నేడు బంగ్లాదేశ్‌లో హిందువులు ప్రాణాలు కోల్పోతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు?" అని ప్రశ్నించారు.బీజేపీ మినహా ఇతర రాజకీయ పార్టీలు గానీ, మీడియా సంస్థలు గానీ ఈ ఘోరాలపై స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. ఇక్కడ లౌకికవాదం మాట్లాడేవారు బంగ్లాదేశ్ పరిణామాలపై నోరు విప్పకపోతే, భవిష్యత్తులో ఇక్కడ కూడా అటువంటి పరిస్థితులు పునరావృతమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**ముస్లిం మైనారిటీలకు విజ్ఞప్తి** భారతదేశంలో ప్రశాంతంగా జీవిస్తున్న ముస్లిం సోదరులు ఈ దాడులను ఖండించాలని ఆయన కోరారు."మేము ఇక్కడ ప్రశాంతంగా బతుకుతున్నాం, అక్కడ జరిగే దాడుల వల్ల మేము కూడా నష్టపోయే అవకాశం ఉంది" అనే విషయాన్ని ముస్లిం మైనారిటీలే గ్రహించి గొంతు ఎత్తాలని సూచించారు. సమాజంలో శాంతి నెలకొనాలంటే మైనారిటీలు కూడా బాధ్యతాయుతంగా స్పందించాలని, లేనిపక్షంలో హిందువులు గనుక తిరగబడితే ఆ ఆవేశాన్ని ఆపడం ఎవరి తరమూ కాదని ఆయన స్పష్టం చేశారు. బంగ్లాదేశ్‌లో హిందువుల రక్షణ కోసం అంతర్జాతీయ సమాజం మరియు భారత ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యత

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు

**ఆసిఫాబాద్ జనవరి 19 (వార్తాప్రభ)** రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఎస్.పి. నితికా పంత్, శాసనమండలి సభ్యులు దండే విఠల్, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, కాగజ్ నగర్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఎ.ఎస్.పి. చిత్తరంజన్, కాగజ్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుద్దాల దేవయ్య లతో కలిసి హాజరై శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులను చేపడుతుందని, సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.

# ఎడిటోరియల్

## ఎన్టీఆర్ కి భారత రత్న... బాబు ఏమి చెప్పారంటే !

తెలుగు తేజం, తెలుగు వారి నిలువెత్తు సంతకం. దిగ్గజ నేత అద్భుత కళా కారుడు ఇలా ఎన్టీఆర్ గురించి చెప్పుకుంటే ఎంతైనా ఉంది. ఆ మహానుభావుడికి భారత రత్న అన్నది ఒక అలంకారం అవుతుంది. అంతే కాదు తెలుగు వారికి అది ఎంతో గర్వకారణం అవుతుంది. ఆయన చేసిన కృషికి ఆ అవార్డు దక్కడం ఎంతో మందికి స్పూర్తి వంతం అవుతుంది. దేశం గర్వించే మహా నేతగా ఎన్టీఆర్ ఉన్నారు అన్నది నిస్సందేహం. ఆయనకు ఈ సమున్నత పౌర పురస్కారం దక్కాలని ఎంతో మంది కోరుకుంటున్నారు. కానీ ఆ ఆకాంక్ష అలాగే ఉండిపోతోంది. అన్న గారు గతించి మూడు దశాబ్దాల కాలం గడచిపోయింది. కానీ భారత రత్న మాత్రం ఆయనను వరించలేదు, ఇదే తెలుగు వారికి పట్టుకున్న ఒక చింత ఆవేదనగా ఉంది.ఎన్టీఆర్ అంటే ఇష్టపడని వారు ఉండరు, ఆయన రాజకీయాల్లో కొనసాగినా అజాత శత్రువుగానే మెలిగారు. ఆయన తెలుగుదేశం అనే ప్రాంతీయ పార్టీని స్థాపించిన జాతీయ భావాలతో కేంద్ర స్థాయిలో కూడా తనదైన రాజకీయం చేశారు. మరో జయ ప్రకాష్ నారాయణ్ మాదిరిగా కేంద్రంలో 1989లో నేషనల్ ఫ్రంట్ ఏర్పాటుకు కారణం అయ్యారు. ఆయన రాజకీయం కూడా ఎంతో ఆదర్శప్రాయంగా ఉండేది. ఆయన పాలన సైతం ఎందరిలో అనుసరణీయమైంది. అలాంటి ఎన్టీఆర్ కి అత్యున్నత పౌర పురస్కారం లభించక పోవడం వెనక కారణాలు ఏమిటి ఎందుకు అవాంతరాలు ఏర్పడుతున్నాయన్నది ఒక చర్చగా నేటికీ ఉంది. ఇక కేంద్రంలో చూస్తే గడచిన కాలంలో 12 ఏళ్ళ పాటు మోడీ పాలన ఉంది. అంతకు ముందు పదేళ్ళ పాటు యూపీఏ పాలన ఉంది. దాని కంటే ముందు ఎన్డీయే వాజ్ పేయి పాల ఆరేళ్ళు ఉంది. ఇలా చూసుకుంటే ఈ అన్ని ప్రభుత్వాలలో ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు అతి ముఖ్య పాత్ర పోషించారు 1998 నుంచి 2004 వరకూ సాగిన వాజ్ పేయి ప్రభుత్వంలో టీడీపీ కీలకంగా ఉంది. ఆనాటి ఏపీ సీఎం చంద్రబాబు ఎన్డీయే కన్వీనర్ గా ఉన్నారు. అలాగే యూపీయే వన్ టూ ప్రభుత్వాలలో కాంగ్రెస్ ఎంపీగా కేంద్ర మంత్రిగా అన్న గారి కుమార్తె పురంధేశ్వరి ముఖ్య పాత్ర పోషించారు. ఇక 2014 నుంచి చూసినా తిరిగి 2024 లో చూసినా బీజేపీ టీడీపీ కలసి పోటీ చేసి కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్నాయి. మరి ఇంత సానుకూల వాతావరణంలో కూడా భారత రత్న పురస్కారం అన్న గారికి ఎందుకు దక్కలేదు అన్న ప్రశ్నకు జవాబు అయితే ఎవరూ చెప్పలేకపోతున్నారు. ఎన్టీఆర్ మూడున్నర దశాబ్దాల సినీ జీవితంలో అందుకున్నది ఒకే ఒక కేంద్ర పురస్కారం. అది 1968లో పద్మశ్రీ మాత్రమే. ఆ తరువాత ఆయనకు పద్మభూషణ్ కానీ పద్మ విభూషణ్ కానీ ఏవీ అవార్డులుగా దక్కలేదు, దానికి కారణం ఆయన రాజకీయాల్లో ఉండడమే అని చెబుతారు. ఆ సమయంలో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండడంతో ఎంతో మందికి ఆ ఉన్నత అవార్డులు దక్కాయి, కానీ ఎన్టీఆర్ ప్రతిభకు మాత్రం అవార్డులుగా వాటిని అందించలేకపోయారు. ఇక రాజకీయాల్లో ఎంతో చరిత్ర సృష్టించిన ఎన్టీఆర్ 1996లో దివంగతులు అయ్యారు. నాటి నుంచి ఆయనకు భారత రత్న ఇవ్వాలని డిమాండ్ అయితే ప్రజల నుంచే ఎక్కువగా ఉంది. ఇక ఎన్టీఆర్ ముప్పయ్యవ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళగిరి కేంద్ర పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ అన్న గారికి భారత రత్న సాధిస్తమని స్పష్టం చేశారు. ఆయన లాంటి రాజకీయ నాయకులు అరుదు అన్నారు ఆయన దేశానికి చెసిన సేవలకు ఆ ఉన్నత పురస్కారం లభించడం అవశ్యం అన్నారు. అందరి మనోభావాలను తాను గుర్తు పెట్టుకుంటాను అన్నారు, అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తామని చెప్పారు. తనకు ఆ ఆశ ఉందని కూడా చెప్పారు. మరి ఈసారి అయినా ఆ కోరిక తీరుతుందా అన్నది చూడాల్సి ఉంది.

## వేమన పద్యాలు సమాజానికి నైతిక విలువలను అందించాయి





**విజయవాడ పశ్చిమ జనవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిది)** యోగి వేమన పద్యాలు సమాజానికి నైతిక విలువలను అందించాయని విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ మరియు అదనపు కమిషనర్ జనరల్ ఏ. రవీంద్ర రావు అన్నారు. సోమవారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద యోగివేమన జయంతి పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగివేమన పద్యాలు సమాజానికి నైతిక విలువలను అందించాయని, వాటిని చిన్నప్పటి నుంచే అభ్యసించడం వల్ల వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందని అన్నారు. సామాజిక సమానత్వం, మానవతా విలువలు, నిజాయితీ, కష్టపడి జీవించడం వంటి అంశాలను యోగివేమన తన పద్యాల రూపంలో తెలిపారని, ఇటువంటి విషయాలని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ (ఇంచార్జ్) పి.సత్యకుమారి, పర్యవేక్షణ ఇంజనీర్ (వర్క్స్) చంద్రశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ ఏ.శ్రీధర్, అకౌంట్స్ ఆఫీసర్ బి. సత్యనారాయణ మూర్తి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.సోమశేఖర్ రెడ్డి, బయాలజిస్ట్ కామేశ్వరరావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

● 1500 మంది పేదలకు అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన నాగుల్ మీరా

**విజయవాడ పశ్చిమ జనవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం 48వ డివిజన్ చిట్టినగర్ సెంటర్లో తెలుగుదేశం ఎన్టీఆర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా 1500 మంది పేదలకు చికెన్ భోజనం వడ్డించారు. అలాగే వందలాదిమంది ముఠా కార్మికులకు తువ్వాళ్ళు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నూర్ బాష్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీ రామారావు ఆశయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ అమలు చేస్తున్నారని చెప్పారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని అన్నారు. గత ఎన్నికల్లో ఎంపీ కేశినేని శివనాద్ కి 57,000, ఎమ్మెల్యే సుజనా చౌదరికి 47 వేల మెజారిటీని పశ్చిమ నియోజకవర్గం అందజేసిందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో కూడా పశ్చిమ లో తెలుగుదేశం పార్టీ విజయ ఢంకా మోగిస్తుందని అన్నారు. పశ్చిమ నియోజక వర్గంలో పేరా బత్తుల రమణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. తెలుగుదేశం ఎన్టీఆర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పేరాబత్తుల రమణ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగు ప్రజల ఆరాధ్య దైవం అని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాలను సీఎం చంద్రబాబు, నారా లోకేష్ అమలు చేస్తున్నారని కొనియాడారు. పశ్చిమ నియోజకవర్గంలోని 22 డివిజన్లలో ప్రతి తెలుగుదేశం కార్యకర్తకు నాగుల్ మీరా అండగా నిలిచారని అన్నారు. నియోజకవర్గంలోని కొండలపై ఉన్న కార్యకర్తలను సైతం వారు ఆపదలో ఉన్నప్పుడు పరామర్శించిన ఏకైక నాయకుడు నాగుల్ మీరా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సాదర బోయిన ఏడుకొండలు, గణపా రామారావు, బెవర జోగేశ్వరరావు, సగురుపిళ్ళ రమేష్, ఎస్.కె సుభాని, ఎస్.కె నాగూర్, పిళ్ళా సాయి, అడ్డూరి శంకర్, బోయళ్ళ కృష్ణ, గుండపు మహేష్, ముచ్చుపల్లి శ్రీను, రాయన రాజా, పేరాబత్తుల వీరకుమార్, తెలుగుదేశం మహిళా నాయకురాళ్లు పేరా బత్తుల రాజేశ్వరి, ఈది పార్వతి, బొంత సీత, వీర్ల రమణమ్మ, రాయన వాణి తదితరులు పాల్గొన్నారు.

# క్రికెటర్ కె.వి.హనుమంతరావు (బాబు) సేవలు చిరస్మరణీయం

*ఏసీఏ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్(చిన్ని), ఏసీఏ కార్యదర్శి, రాజ్యసభ ఎంపి సానా సతీష్ బాబు సంతాపం*



**విజయవాడ పశ్చిమ జనవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గుంటూరు కు చెందిన క్రికెటర్, రైట్ హ్యాండ్ బ్యాట్స్ మెన్, రైట్ హ్యాండ్ ఆర్మ్ మీడియం పేస్ బౌలర్ మాజీ ఆంధ్రా రంజీ క్రికెట్ ప్లేయర్ కె.వి.హనుమంతరావు (బాబు) (80) మృతి పట్ల ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఏసీఏ కార్యదర్శి, రాజ్యసభ ఎంపి సానా సతీష్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన మరణం ఆంధ్రప్రదేశ్ క్రికెట్ రంగంలో తీరని లోటని ఏసీఏ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడ ఎస్.ఆర్.ఆర్. అండ్ సి.వి.ఆర్ గవర్నమెంట్ కాలేజీ లో గవర్నమెంట్ లెక్చరర్ గా రిటైర్డ్ గా అయి... హైదరాబాద్ లో నివాసం వుంటున్న కె.వి.హనుమంతరావు (బాబు) వయోభారం కారణంగా బుధవారం (జనవరి 14 న) మృతి చెందారు.కె.వి.హనుమంతరావు (బాబు) పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని కోరుకుంటూ శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు ఏసీఏ తరఫున ఏసీఏ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని),రాజ్యసభ ఎంపి సానా సతీష్ తన ప్రగాఢ సానుభూతి తెలియజేయటంతోపాటు ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు.కె.వి.హనుమంతరావు (బాబు) ఆంధ్ర తరుపున రెండేళ్లు ఇంటర్ అసోసియేషన్ టోర్నమెంట్, ఆంధ్ర యూనివర్శిటీ తరుపున ఇంటర్ యూనివర్శిటీ టోర్నమెంట్ లో ప్రాతినిధ్యం వహించి మెరుగైన ప్రదర్శన చేసి, ప్రతిభను నిరూపించారన్నారు.1972-73 లో ఆంధ్ర తరుపున రంజీ ట్రోపి లో ఆడారని తెలిపారు. క్రికెట్ కు అంకితమై ఎనలేని సేవలు చేశారన్నారు. క్రికెట్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఆంధ్రా రంజీ మ్యాచ్ లో అగ్రశ్రేణి ఆటగాడిగా మంచి గుర్తింపు పొందిన కె.వి.హనుమంతరావు (బాబు) నేటితరం క్రీడాకారులకు ఆదర్శమన్నారు.

# సగురుపిళ్ళ రమేష్ ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ

*ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాగుల్ మీరా*



**విజయవాడ పశ్చిమ జనవరి 19: (వార్తా ప్రభ ప్రతినిధి)**మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వర్ధంతి కార్యక్రమం 47వ డివిజన్లో తెలుగుదేశం నాయకులు సగురుపిళ్ళ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నూర్ బాష్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా చేతుల మీదుగా 200 మంది మహిళలకు చీరలు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగుల్ మీరా మాట్లాడుతూ అన్న ఎన్టీ రామారావు ఆశయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన తనయుడు నారా లోకేష్ అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం విశేషంగా పాటుపడుతున్నారని కొనియాడారు. బీసీల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని, బీసీలను ప్రోత్సహిస్తున్నదనీ అన్నారు. పేదలకు ఎల్లవేళలా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. 47వ డివిజన్ తెలుగుదేశం నాయకులు సగురుపిళ్ళరమేష్ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీ రామారావు పేద ప్రజల కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి వారి అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను అమలు చేస్తూ ప్రస్తుత సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశం కృషి చేస్తున్నారని అన్నారు. అలాగే పశ్చిమ నియోజకవర్గంలో నూర్ భాష్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా తెలుగుదేశం నాయకులకు, కార్యకర్తలకు అండదండగా నిలిచిన ఏకైక నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పైలా నరసింహారావు, మైలపల్లి రాజు, కానూళ్ళ చంద్రశేఖర్, వెనిగళ్ళ అమర్ బాబు, తామడ తిరుపతిరావు, భోగవల్లి నీలకంఠేశ్వరరావు, గూడేల మహేష్, రోసి, సింహాచలం, వాండ్రాశి బంగారు రాజు, ప్రభు చరణ్, తమ్మిన శేఖర్ ,చింతాడ బాల, కొక్కిలిగడ్డ యశ్వంత్, విఠల్ ,ఈది పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ నియోజకవర్గం 46వ డివిజన్ లో ఎన్టీఆర్ వర్ధంతి.





**విజయవాడ పశ్చిమ జనవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాజకీయరంగంలో అలుపెరగని పోరాట యోధుడు నందమూరి తారక రామారావు అని నూర్ బాషా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కె నాగుల్ మీరా, కొనియాడారు. ఎన్టీఆర్ పాలనలో విద్యా వైద్య వ్యవసాయ రంగాల్లో తీసుకువచ్చిన సంస్కరణలు నేడు అన్ని పార్టీలు అనుసరిస్తున్నాయని చెప్పారు. 46వ డివిజన్ లో చాంద్ అండ్ బ్రదర్స్ యూత్, ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి, నూర్ భాషా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్. కె నాగుల్ మీరా హాజరై ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పేద ప్రజలకు చీరల పంపిణీ చేశారు. సందర్భంగా నాగుల్ మీరా మాట్లాడుతూరాజకీయ రంగంలో అలుపెరగని పోరాట యోధుడు ఎన్టీఆర్ అని అన్నారు. పేదవాళ్లకి కూడు, గూడు,గుడ్డ, అనే నినాదంతో స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, అందుకే ఎన్టీఆర్ ప్రజల్లో గుండెల్లో చిరస్థాయిగా నిలచిపోయారన్నారు.ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లోచాంద్ అండ్ బ్రదర్స్ యూత్ అధ్యక్షులు షేక్ కాజారహీంతుల్లా, ప్రధాన కార్యదర్శి వేముల వాసు, కార్యదర్శి షేక్ హుస్సేన్ అయ్యా, సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ దాసు, ఉపాధ్యక్షులు షేక్ సిద్దయ్య, ఉపాధ్యక్షులు షేక్ బాబు, కోశాధికారి కొరగంజి రమణ, దిటి ప్రభుదాస్ టీం, రాయుడు టీం, గంగాధర్ టీం, బెవర లోకేష్ టీం, తాజ్ నోత్ శ్రీనివాస్ నాయక్ టీం,కొత్త రాము టీం, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం అందించాలి



**విజయవాడ పశ్చిమ జనవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం అందించాలని విజయవాడ నగరపాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ అన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను, విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి సమస్యకు క్షేత్రస్థాయిలో అధికారులందరూ పరిశీలించాలని, అర్జీదారులకు వారి సమస్యకు శాశ్వతమైన పరిష్కారం అందిస్తామన్న భరోసాని ఇవ్వడమే కాకుండా సత్వరమే అందించేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 9 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 4, ఇంజనీరింగ్ 3, పబ్లిక్ హెల్త్ 1, రెవెన్యూ 1 మొత్తం కలిపి 9 ఫిర్యాదులను అందుకున్నారు అధికారులు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (జనరల్) ఏ. రవీంద్రరావు, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఐ/సీ పి సత్యకుమారి, పర్యవేక్షణ ఇంజనీర్ (వర్క్స్) చంద్రశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, ఎస్టేట్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, బయాలజీ వి.కామేశ్వరరావు పాల్గొన్నారు.

## సంస్కృతాంధ్ర పండితులు తాళ్లూరి మాతృమూర్తి కి ఘన నివాళులు



**గుంటూరు, జనవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సంస్కృతాంధ్ర పండితులు ప్రకాశం జిల్లా తిమ్మసముద్రం శ్రీ గోరంట్ల వెంకన్న సంస్కృత కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డా తాళ్లూరి ఆంజనేయులు మాతృమూర్తి శతాధిక వృద్ధురాలు, దివంగత శ్రీమతి సరస్వతి (102) చిత్రపటానికి పలు రంగాల ప్రముఖులు, బంధుమిత్రులు ఘనంగా నివాళులర్పించారు.కారంచేడు స్వగృహం లో ఆదివారం జరిగిన పెద్ద కర్మ కు ఆంజనేయులు చిన్ననాటి స్నేహితులు, రాష్ట మాజీ మంత్రి డా. దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఆ కళాశాల విద్యార్థి సంఘ పూరవాధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు, సీనియర్ జర్నలిస్ట్ ఎస్ కొండలరావు, హెూటల్స్ అధినేత ఎస్ నారాయణరెడ్డి తదితరులు చిత్రపటం వద్ద నివాళులర్పించి, ఆంజనేయులు మాస్టారు ను పరామర్శించి తమ ప్రగడ సంతాపం తెలిపారు.

## నవీన్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉదయభాను



**పెనుగంచిప్రోలు, జనవరి 19( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు జనసైనికుడు, జనసేన పార్టీ సోషల్ మీడియాలో యాక్టివ్ గా పనిచేసే కందుకూరు నవీన్ కుమార్ జన్మదిన సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ తునికిపాటి శివ , గూడపాటి శ్రీనివాసరరావు , సుంకర నాగరాజు , శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మతి స్థిమితం లేక ఇంటి నుండి బయటకు వెళ్లిన ఆవుల భార్గవ్



**పెనుగంచిప్రోలు, జనవరి 19( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు మండలం లోని శనగపాడు గ్రామంలో ఆవుల భార్గవ్ తల్లిదండ్రులు ఇటీవల మరణిం చారు. అతను ఇంటి నుంచి మతిస్థిమితం లేక బయటకు వెళ్ళిపోయాడు. తాతయ్య నాయనమ్మ సంరక్షణలో అతను ఉంటున్నాడు. వారు వయసు రీత్యా 80 సంవత్సరాలు పైబడినవారు కావున ఇతనిని వెతికే ఓపిక లేదు.కావున మానవత్వంతో అతను మీకు కనిపించిన యెడల ఈ క్రింద నెంబర్లకు దయ చేసి సమాచారం అందించిన యెడల వారికి మాచాత నైనా పారితోషికం ఇవ్వబడును...9948347647- 8096112155 - 9440796463....

## ఎంపీ క్యాంప్ కార్యాలయం లో ఎన్టీఆర్ కి ఘన నివాళి

*పేదలకు పండ్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు*



**విజయవాడ పశ్చిమ జనవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గం గణపతి రావు రోడ్ లో గల తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గం ఎంపీ కేశినేని శివనాథ్ క్యాంపు కార్యాలయం నందు ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం జరిగింది..ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల కమిటీ నాయకులు, సభ్యులు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం పేదలకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది.

## మహిళల విజ్ఞప్తి మెరకు ప్రసాదం స్వీకరించిన ట్రాఫిక్ డిసిపి షేక్ షరీన్ బేగం



**ఇబ్రహీంపట్నం, జనవరి 19(వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ డిసిపి మహిళల విజ్ఞప్తి మెరకు ప్రసాదం స్వీకరించారు. రింగ్ సెంటర్లో స్థానిక శివ భక్తులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ పర్యవేక్షిస్తున్న షరీన్ బేగం ను ప్రసాదం స్వీకరించాల్సిన ఆహ్వానించారు.. వారి ఆహ్వానం మేరకు ఎంతో ఆప్యాయంగా వారిని పలకరించి ప్రసాదం తిన్నారు. మహిళలు సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో అభినందనీయమని వారిని ప్రశంసించారు. ఏసీబీ దుర్గారావు ప్రసాదం స్వీకరించారు.

# రక్తదానం ఒక ప్రాణాన్ని నిలబడడానికి చేసే నిశ్శబ్దమైన మహోన్నత కార్యం

- చదువుకున్న రోజుల్లో హృదయాన్ని తాకిన సంఘటన 28 సార్లు రక్తదానం చేసేలా 1000 పైగా రక్తదాతలను ప్రోత్సహించేలా చేసింది
- సంకాబత్తుల వెంకట్: చైర్మన్ : హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ

**గన్నవరం జనవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రక్తదానం ఒక ప్రాణాన్ని నిలబడడానికి చేసే నిశ్శబ్దమైన మహోన్నత కార్యమని, చదువుకున్న రోజుల్లో కళ్ళు ముందు రోడ్డు మీద జరిగిన ఎదురైన ఒక సంఘటన నా హృదయాన్ని కదిలించిందని,ఆ దృశ్యంతో మానవత్వం విలువను బోధించి,అవసరంలో ఉన్నవారికి ప్రాణదానం చేసే రక్తదానమే గొప్ప సేవ అని అర్థమయ్యేలా చేసిందని అప్పటి నుంచే రక్తదానం చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతూ ఎంతో మందిని రక్తదానం వైపు ప్రోత్సహించే గొప్ప అవకాశం నాకు లభించిందని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ అన్నారు.విజయవాడ కామినేని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విజయవాడ కి చెందిన జాస్తి విజయలక్ష్మి గారికి సోమవారం నాడు వెంకట్ రక్తదానం చేశారు.ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ మాట్లాడుతూ దివ్యాంగులకు,పేదలకు వృద్దులకు వితంతువులకు విద్యార్థులకు అండగా ఉండటమే కాకుండా గన్నవరం ప్రాంతంలో మానసిక దివ్యాంగుల కొరకు స్పందన మానసిక వికాస కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా విద్యా వైద్య రవాణా భోజన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆపదలో ఉన్నవారికి 28 సార్లు రక్తదానం చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని ఇప్పటి వరకు 1000 పైగా రక్తదాతలను అవగాహన కల్పించి ప్రోత్సహించడం జరిగిందని వెంకట్ అన్నారు.రక్తదానం తెలియని ముఖానికి ఇచ్చిన జీవనవరమని,ఎవరో తెలియని వ్యక్తి ప్రాణం నిలవాలన్న ఒక్క ఆలోచనతో ముందుకు వచ్చిన రక్తదాతలు మానవత్వానికి అర్థాన్ని చెబుతున్నారని,ప్రమాదాలు, అత్యవసర చికిత్సలు, ప్రసవ సమయంలో రక్తం అవసరమైన వేళ, ఒకరి రక్తం మరొకరి జీవితంగా మారిందని వెంకట్ అన్నారు.స్వలాభం ఆశించకుండా, ఎటువంటి ప్రతిఫలం కోరకుండా రక్తదానం చేస్తున్న దాతలు సమాజంలో ఇంకా మానవత్వం సజీవంగా ఉందని చాటుతున్నదని,అవసర సమయంలో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు జరుగుతున్న ఈ కాలంలో, రక్తదానం ఒక నిశ్శబ్ద సేవగా నిలుస్తోందని,రక్తం ఇచ్చిన క్షణం తర్వాత దాత తన పనికి వెళ్లిపోతాడని, కానీ అతని రక్తం ఎవరి జీవితాన్నో నిలబెడుతుందని వెంకట్ పేర్కొన్నారు.మనిషి మనిషికి అండగా నిలిచినప్పుడే సమాజానికి నిజమైన అర్థం వస్తుందని, ప్రతి ఆరోగ్యవంతుడు ముందుకు వచ్చి రక్తదానం చేయడం ద్వారా మానవత్వాన్ని నిలుపుకోవాలని వెంకట్ పిలుపునిచ్చారు. రక్తదానం చేయడంలో ఇంకా ఎన్నో అపోహలు ఉన్నాయని అవి తొలగిపోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వెంకట్ అన్నారు ఒకరికి సహాయం చేయడంలోనే జీవితానికి అర్థమని,పరోపకారం చేయని జీవితం వృధా అని,ఎన్నో ఇబ్బందులు ఎదురైనా,మన వల్ల ఒక్కరికి అయినా సహాయం,మేలు చేసామన్న తృప్తే ముందుకు సాగేందుకు శక్తినిస్తోందని వెంకట్ అన్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి భాద్యత - ఎస్సై రమాదేవి





**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన కూడలిలో వాహనదారులకు స్థానిక ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన అర్రివ్ అలీవ్ ప్రోగ్రామ్ ని సోమవారం ఎస్సై, రమాదేవి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను ఆర్ అండ్ బి ఏ,ఈ , ఏ,ఎం,వి ఐ, మానస, సుజాతనగర్ స్టేషన్ సిబ్బంది తో పరిశీలించారు అనంతరం ఎస్సై రమాదేవి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారించాల్సిన భాద్యత ప్రజలందరిది అని ఒక కుటుంబం లో ఒక వ్యక్తి మరణించడం అంటే అతను మన మధ్యనుండి వెళ్లిపోవడం కాదని ఒక కుటుంబం రోడ్డు మీద పడడమే అని అన్నారు రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వారి అందరి సగటు వయసు ఎక్కువగా 15 నుండి 40 లోపు వారే అని అన్నారు. దీనికి ప్రాథమిక కారణాలు హెల్మెట్ లేకపోవడం, అతి వేగం, మద్యం సేవించడం వంటివి ఉన్నాయని అన్నారు పోలీస్ వారు వెహికల్ చెకింగ్ చేసి ఫైన్స్ విధించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుకున్న చాలా మంది వాహనదారులు మమ్మల్ని తిట్టుకుంటారు కానీ వారు జాగ్రత్తగా గమ్యం చేరడం కోసం వారికి ఒక హెచ్చరికలాగా ఉండాలని మేము తనిఖీ చేస్తున్నామని అన్నారు అంతే కానీ ప్రజలను ఇబ్బంది పెట్టడం మా ఉద్దేశ్యం కాదని.దయచేసి రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు వ్యక్తి గత భాద్యతగా వహించాలని అక్కడ ఉన్న ప్రజలతో ప్రమాణం చేయించి అవగాహన కల్పించారు

## రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి



**చేజర్ల జనవరి 19 (వార్తాప్రభ)** నెల్లూరు జిల్లా చేజెర్ల మండల పరిధిలోని నెర్నూరు చిత్తలూరు గ్రామాలలో సోమవారం జొన్న శెనగ పంటలో ఎన్ఎఫ్ఎస్ఎమ్ క్లస్టర్ డెమోస్ కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏడిఏ శివనాయక్ మరియు మండల వ్యవసాయ అధికారి హిమబిందు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని అలాగే భూమి ఆరోగ్యాన్ని కాపాడాలని రైతులకు సూచించారు.అలాగే రైతులు చవుడును నిర్మూలించాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎల్ సుజాత విఎఎలు నాగభూషణం ఝాన్సీ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## దోమల బెడద నుంచి ప్రజారోగ్యాన్ని కాపాడండి



**చేజర్ల జనవరి 19 (వార్తాప్రభ)** చేజర్ల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో దోమల బెడదతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలు వాతావరణ మార్పులు మరియు పరిసరాల్లో అపరిశుభ్రత కారణంగా దోమలు విపరీతంగా పెరిగాయి.దీంతో డెంగ్యూ మలేరియా వంటి విషజ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామాల్లో నిల్వ నీరు కాలువల్లో మురుగు చెత్త కుప్పలు దోమల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా మారాయని స్థానికులు అంటున్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు జ్వరాలతో బాధపడే పరిస్థితి ఏర్పడుతోంది.వెంటనే అన్ని గ్రామాలలో పంచాయతీ సిబ్బంది దోమల నివారణ చర్యలు చేపట్టాలని, ఫాగింగ్ చేయాలని నిల్వ నీటిని తొలగించాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు తక్షణ చర్యలు అవసరమని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి- మంత్రి కొల్లు రవీంద్ర.



**మచిలీపట్నం జనవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం మంత్రి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ తో కలిసి నగరంలోని రహదారులు భవనాలు అతిథి గృహంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి అభివృద్ధి పనులపై సమీక్షించారు. ముఖ్యంగా మచిలీపట్నం నియోజకవర్గంలో చేపట్టిన గృహ నిర్మాణ పథకం, మచిలీపట్నం నగరపాలక సంస్థ, ముడా పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రివర్యులు జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్, సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా చర్చించి వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మచిలీపట్నం నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతంలో 6,185 ఇంటి ప్లాట్ లకు గాను 4,550 ఇళ్ళు మంజూరు చేసి కేటాయించగా 2010 ఇళ్ళు కొన్ని పూర్తయి మరికొన్ని పురోగతిలో ఉన్నాయన్నారు.అలాగే పట్టణ ప్రాంతంలో 20,602 ఇళ్ల ప్లాట్లకు గాను 15,588 ఇళ్ళు మంజూరు చేసి స్థలాలు కేటాయించగా 3,018 ఇళ్ళు కొన్ని పూర్తికాగా, మరికొన్ని పురోగతిలో ఉన్నాయన్నారు. పురోగతిలో ఉన్న ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ఖాళీగా ఉన్న ప్లాట్లను, ఇంకా నిర్మాణం మొదలుపెట్టని ఇళ్ల వివరాలను వెంటనే సేకరించాలన్నారు.మునిసిపల్ పరిధిలో వివిధ మురికి కాలువలు, రహదారుల నిర్మాణ పనులను ప్రత్యేక శ్రద్ధ వహించి త్వరితగతిన సత్వరమే పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గంలో అందరు ఓడరేవు, ఫిషింగ్ హార్బర్ త్వరలో ప్రారంభం కానున్న దృష్ట్యా వాటి ఆధారంగా వివిధ పరిశ్రమలు నెలకొల్పేందుకు చాలామంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని వారందరినీ ప్రోత్సహించేందుకు వీలుగా అవసరమైన స్థలాలను వెంటనే కేటాయించుటకు తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు.అలాగే నియోజకవర్గంలో మంగినపూడి బీచ్ ఆధారంగా పర్యాటక అభివృద్ధికి సంబంధించిన వివిధ పనులను చేపట్టే దిశగా ముమ్మరంగా ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి మచిలీపట్నం ఇన్చార్జ్ ఆర్డిఓ పోతురాజు, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, సహాయ కమిషనర్ గోపాలరావు, ప్రజారోగ్య శాఖ ఈఈ ప్రవీణ్, ముడా కార్యాలయ సిటీ ప్లానర్ సుగుణ కుమారి, తహసిల్దారు మధుసూదన్ పలువురు ఏఈలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# నకిలీ పాసు పుస్తకాలు పంపిణీ చేస్తే కఠిన చర్యలు

**చేజర్ల మండల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి**

**చేజర్ల మండల తహశీల్దారు ఆర్ మస్తానయ్య**



**చేజర్ల జనవరి 19 (వార్తాప్రభ)** డికేటి ఫేక్ పట్టాలు సృష్టించి గ్రామాలలో ఉన్న రైతులకు ప్రజలకు పంపిణీ చేస్తున్నారంటూ చేజర్ల మండల తహశీల్దారు కార్యాలయానికి పలువురు ఫిర్యాదు చేశారంటూ ఆర్ మస్తాన య్య చేజర్ల మండల ప్రజలకు పత్రిక ముఖముగా పేర్కొనడం జరిగింది.ఈ సందర్భంగా వారు పేర్కొంటూ ప్రైవేటు వ్యక్తులు కొంతమంది ముఠాలుగా తయారై రైతులను మోసం చేస్తున్నారంటూ రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫేక్ పట్టాలు పంపిణీ జరిగినట్లయితే వెంటనే మండల తహశీల్దారు కార్యాలయానికి తెలియజేయాలని వారు సూచించారు.అలాగే ఫేక్ పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు రుజువైతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండలంలోని భూములకు సంబంధించి ఎటువంటి పట్టాలు అయినా పట్టాదారు పాస్ పుస్తకములు జారీ చేయుటకు మరియు భూమి రికార్డులు దిద్దుబాటుకు కేవలం ప్రభుత్వ విధానాలు మరియు అధికారిక ప్రక్రియలో అమల్లో ఉంటాయని వారు పేర్కొన్నారు.వ్యక్తిగతంగా ఎవరు పట్టాలు సృష్టించడం లేదా ఇవ్వడం సాధ్యం కాదు కాబట్టి ఆ విధంగా ఎవరైనా ఇస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు .అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి ఈ విధంగా దొంగ పట్టాలు సృష్టించి ప్రజలకు పంపిణీ చేస్తున్నారని అలా ఎవరైనా పంపిణీ చేస్తున్న సమయంలో ప్రజలకు విషయం తెలిసి కార్యాలయానికి సంప్రదిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# మిల్క్ ఫ్యాక్టరీ ఆవరణలో దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కి ఘన నివాళులు



**విజయవాడ పశ్చిమ జనవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమం కృష్ణా మిల్క్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.మిల్క్ ఫ్యాక్టరీ ఆవరణలో గల ఎన్.టి.అబశ్రీశ్రీఆర్ కాంస్య విగ్రహమునకు పూలమాల వేసిన కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఎన్టీఆర్ కి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత అని, పేదల సంక్షేమానికి, రైతుల అభివృద్ధికి అంకితభావంతో పనిచేసిన దార్శనిక నాయకుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, విధానాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.మ్యాక్స్ చట్ట రూపకర్తగా, సహకార రంగానికి స్ఫూర్తి ప్రదాతగా, సహకార రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని తెలిపారు. ఆయన అవలంబించిన విధానాలు మరియు సహకార రంగాన్ని బలోపేతం చేయడానికి చేసిన కృషి ఫలితంగానే, జిల్లాలో సహకార వ్యవస్థ భారతదేశంలోనే అత్యుత్తమంగా, ఆదర్శవంతంగా పనిచేస్తోందని పేర్కొన్నారు.మ్యాక్స్ చట్టం ద్వారా రైతులకు స్వయం ప్రతిపత్తి కల్పించి, వారి ఉత్పాదనలకు వారే ధర నిర్ణయించుకోవాలనే నందమూరి తారక రామారావు ఆశయాలు, ఆలోచనలను తు.చా. తప్పకుండా పాటిస్తున్నసహకార సంస్థ కృష్ణా మిల్క్ యూనియన్ అని ఈ సందర్భంగా చైర్మన్ తెలిపారు.భవిష్యత్తులో కూడా నందమూరి తారక రామారావు స్ఫూర్తితో పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి మరింత కృషి చేయాలని చలసాని ఆంజనేయులు ఈ సందర్భంగా సిబ్బందికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమితి అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ ఎన్టీఆర్ జిల్లా కిసాన్ మోర్చా నూతన కమిటీ ఏర్పాటు

**విజయవాడ పశ్చిమ జనవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారతీయజనతాపార్టీ ఎన్టీఆర్ జిల్లా కిసాన్ మోర్చా నూతన కమిటీని సోమవారం కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చిగురుపాటి కుమార్ స్వామి ప్రకటించారు.కిసాన్ మోర్చా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కొల్లి నాగేశ్వరావు భారతీయ జనతా పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ కిసాన్ మోర్చా ఎన్టీఆర్ జిల్లా కమిటీని ప్రకటించి రాష్ట్ర కార్యాలయంలో నియామక పత్రాలు అందించారు. ఈ నూతన కమిటీ ఉదయం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవాలయంలో కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని రాష్ట్ర కార్యాలయంలో నియామక పత్రాలు అందుకున్నారు.



## మీకోసం అర్జీలను సకాలంలో పరిష్కరించాలి- జిల్లా కలెక్టరు డీకే బాలాజీ.



**మచిలీపట్నం జనవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వివిధ ప్రాంతాల ప్రజల నుండి అందుతున్న మీకోసం అర్జీలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, డి ఆర్ ఓ చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, పి టి సి డిఎస్పి శ్రీనివాసరావులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక-మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ అర్జీదారుల నుండి సమస్యలను ఎంతో ఓపికగా ఆలకించి సంబంధిత అధికారులను పిలిపించి వాటిని పరిష్కరించాలని అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి సకాలంలో పరిష్కరించాలని సూచించారు ఆ ప్రకారం కలెక్టరేట్లో మొత్తం 75 అర్జీలు జిల్లా అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ సోమశేఖర్, డిఎంహెచ్వో డాక్టర్ యుగంధర్, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, డిపిఓ డాక్టర్ జె అరుణ, డ్వామా, డి ఆర్ డి ఏ పి డి లు శివప్రసాద్, హరిహరనాథ్, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, పౌరసరఫరాల సంస్థ డిఎం శివరాం ప్రసాద్,డిటిడబ్ల్యూఓ ఫణి ధూర్జటి, మార్కెటింగ్ ఏడి నిత్యానందం తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సఖి వన్ స్టాప్ సెంటర్ వాహనం ను ప్రారంభించిన జిల్లా కలెక్టరు



**మచిలీపట్నం జనవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సోమవారం కలెక్టరేట్ వద్ద సఖి వన్ స్టాప్ సెంటర్ కు కేటాయించిన ప్రత్యేక వాహనాన్ని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు, బాలికలు ఎదుర్కొనే హింస, వేధింపులు, వివక్ష వంటి సమస్యలకు తక్షణ సేవలు అందించడంలో సఖి వన్ స్టాప్ సెంటర్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. కొత్తగా ప్రారంభించిన ఈ వాహనం ద్వారా బాధితులకు తక్షణ చేరువ, కౌన్సిలింగ్, వైద్య, పోలీస్, న్యాయ సహాయం వంటి సేవలను వేగవంతంగా అందించవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్,ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి,సఖి వన్ స్టాప్ సెంటర్ సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ పి అర్చిష్మ, డిసిపిఓ. కిషోర్ ,చైల్డ్ లైన్ డిస్టిక్ కోఆర్డినేటర్ నాగరాజు , వన్ స్టాప్ సెంటర్ చైల్డ్ లైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగి వేమన జయంతి.

**నివాళులర్పించిన జిల్లా కలెక్టరు డీకే బాలాజీ.**



**మచిలీపట్నం జనవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సోమవారం కలెక్టర్ కార్యాలయం లోని పిజిఆర్ఎస్ మీటింగ్ హాల్ నందు ప్రజాకవి, సామాజిక సంస్కర్త యోగి వేమన జయంతిను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం,నవీన్, డిఆర్ఓ కే.చంద్రశేఖర రావు,జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి ధూర్జటి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య కుమార్ కు జాతీయ ప్రతిభా పురస్కారం



**పాలకొల్లు, జనవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పాలకొల్లు శంభుని పేట కు చెందిన ఉపాధ్యాయుడు, ప్రముఖ కవి, రచయిత అయిన కొల్లాబత్తుల సూర్య కుమార్ జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపికయ్యారు. శ్రీశ్రీ కళావేదిక, ప్రపంచ తెలుగు సంస్కృత కళావేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమి బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు రైటర్స్ అకాడమమి, గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో, కళారత్న కత్తిమండ ప్రతాప్ సారధ్యంలోఈ నెల 21న విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియంలో ప్రాచీన కవుల వారసులచే నిర్వహించనున్న సాహితీ పట్టాభిషేక మహోత్సవంలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు కళావేదిక జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరి భూషణం నుంచి ఆహ్వానం అందినట్లు సూర్య కుమార్ సోమవారం విలేకరులకు తెలిపారు.ఈ సందర్భం గా పలువురు సూర్య కుమార్ కు అభినందనలు తెలిపారు.

## వార్తా ప్రభ"2026 నూతన సం. క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎల్బీనగర్ డిసిపి



**ఎల్బీనగర్/వార్తప్రభ (జనవరి19):**"అవినీతిపై సమరం" నినాదంతో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రత్యేక కథనాలు ప్రచురిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న "వార్తా ప్రభ" దినపత్రిక 2026 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఎల్బీనగర్ డీసీపీ డాక్టర్ అనురాధ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు ఉపయోగపడే ప్రచురణలు వెలువడాలని ఆకాంక్షించారు. ప్రముఖ దినపత్రిక క్యాలెండర్‌ను తన చేతుల మీదుగా ఆవిష్కరించటం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్తా ప్రభ రిపోర్టర్ వి.భి.రుషి,లయన్స్ క్లబ్ కొత్తపేట డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ విజయ రంగ తదితరులు పాల్గొన్నారు.

## పులివర్తి నాని ఆశయాలను ముందుకు తీసుకు వెళుతున్న మండలం లోకేష్ రాయల్



**చంద్రగిరి :జనవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అతడు వీర విధేయుడు... అండగా నిలిచిన వారికోసం ఇందాకైనా వెళ్తాడు.. ఒక్క మాటలో చెప్పాలంటే చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని నమ్మిన బంటు... ఆయన చెప్పిన బాటలో నడుస్తూ ఆయన చూపిన బాటలో పయనిస్తూ ఆయన ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తున్న వ్యక్తి మన మండలం లోకేష్ రాయల్. చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా నాలుగవ రోజైన రోజు గ్రామదేవతులైన 5 మంది అక్కా చెల్లెలు కలిసి కొండచుట్టు అత్యంత వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ .ఇందులో భాగంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గ్రామ దేవత అయిన మూలస్థాన ఎల్లమ్మకు ఉదయం పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం జరిగిన ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న పులివర్తి నాని పట్టణంలోని ప్రజలందరినీ పార్టీ నాయకులతో కలిసి ప్రతి ఒక్కరిని పేరు పేరునా పిలిచి ఆప్యాయంగా పలకరిస్తూ ఊరేగింపు సాగింది . చంద్రగిరి రాయల వారి కోట దగ్గరకు చేరుకోగానే యూనిట్ ఇంచార్జ్ మండలం లోకేష్ రాయల్ పులివర్తి నానికి ఘనంగా స్వాగతం పలికి దుశ్శాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మండలం లోకేష్ రాయల్ ఆప్యాయంగా దగ్గరకు తీసుకొని పలకరించారు. అంతతో ఆగకుండా మండలం లోకేష్ రాయల్ తో పాటు ఉన్న కోట ప్రజలను సైతం మాట్లాడి అందరితో కలిసి ఊరేగింపుగా తరలి వెళ్లారు.

## వేమన ఆశయాలు నేటికీ మార్గదర్శకం

***ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవిప్రభు***



**తిరుపతి :జనవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజాకవి, తత్వవేత్త, సామాజిక సంస్కర్త యోగి వేమన జయంతిని ప్రతి సంవత్సరం జనవరి 19 న ఘనంగా నిర్వహి ంచుకుంటామని అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవి ప్రభు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యోగి వేమన తన పద్యాల ద్వారా కుల, మత, ఆర్థిక భేదాలను తీవ్రంగా ఖండిస్తూ సమానత్వం, మానవత్వం, సత్యం, నైతిక విలువలను ప్రజల్లో నాటేందుకు కృషి చేసిన గొప్ప తత్వవేత్త అని తెలిపారు. అంధవిశ్వాసాలు, మూఢనమ్మకాలను ఎదిరిస్తూ సామాజిక చైతన్యాన్ని కలిగించిన మహనీయుడు వేమన అని తెలిపారు. వేమన రచించిన పద్యాలు సరళమైన ప్రజాభాషలో ఉండటంతో సామాన్య ప్రజలకు సైతం సులభంగా అర్థమయ్యాయని, వాటిలోని తాత్విక భావనలు నేటికీ సమాజానికి దిక్సూచిగా నిలుస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఫారెన్సిక్ ప్రొఫెసర్ డాక్టర్ రామ్మోహన్ రావు మాట్లాడుతూ మానవుడు నిజాయితీగా, నైతికంగా జీవించాలనే సందేశాన్ని వేమన తన జీవితాంతం ప్రజలకు అందించారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. యోగి వేమన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం కడప జిల్లా నందు "యోగి వేమన విశ్వ విద్యాలయం"ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఉమాదేవి, ఆఫీస్ సూపరిటెండెంట్ రేణుక, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఏటుకూరు గిరిబాబు, తిరుపతి జిల్లా మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ కెసి సుబ్రహ్మణ్యం, వైద్య విద్యార్థులు, వైద్య సిబ్బంది, మరియు ఎస్వీ వైద్య కళాశాల పి ఆర్ ఓ వీర కిరణ్ తదు తరులు పాల్గొన్నారు.

## అంజుమన్ భూముల వివాదంపై జగన్ మౌనం ఎందుకు

**మైనార్టీ భూములు అంటే ప్రభుత్వాలకు ఎందుకు అంత చులకన**

**రాష్ట్ర అహలే సున్నతుల్ జమాత్ కన్వీనర్ అల్తాఫ్ బాబా**



**ఇబ్రహీంపట్నం, జనవరి 19(వార్తా ప్రభ ప్రతినిధి):** ముస్లింలపై అన్ని రాజకీయ పార్టీలు వివక్షత చూపుతున్నాయని, ముస్లిం భూములు అంటే ప్రభుత్వాలకు అంత చులకన ఎందుకని దుయ్యబట్టారు రాష్ట్ర అహలే సున్నతుల్ జమాత్ కన్వీనర్ అల్తాఫ్ బాబా. మంగళగిరిలో అంజుమన్ భూములను అల్తాఫ్ బాబా, భారత చైతన్య యోజన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర యాదవ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నాడు ముస్లింలు ఓట్లు వేయించుకొని ముస్లింలను జగన్ మోసం చేశారని, నేడు కూటమి ప్రభుత్వం అదే దారిలో వెళ్తుందని అన్నారు. ముస్లింలకు అన్యాయం జరుగుతుంటే ఆమడ దూరంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ముస్లిం మైనార్టీల ఓట్లు కావాలి కానీ వారి కష్టాలు పట్టవా అని అన్నారు. సొంత నియోజకవర్గంలో ఇంత వివాదం జరుగుతుంటే మంత్రి నారా లోకేష్ ఎందుకు ముస్లిం సంఘాలతో చర్చలు జరపడం లేదని అన్నారు. ముస్లింల భూములు అభివృద్ధి చేయాలంటే వారితో చర్చలు జరిపి ప్రణాళికలు సిద్ధం చేయాలని, అంతేకానీ ఇష్టానుసారంగా లాక్కోవడం సరైన పద్ధతి కాదని ప్రభుత్వాన్ని ఉద్దేశించి అన్నారు

## ఘనంగా రుద్ర సంపుటిత గణపతి పాశుపతం అభిషేకం







**కుత్బుల్లాపూర్, జనవరి 19, (వార్తాప్రభ) :** శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మౌని / ఛోళ్ళంగి అమావాస్య పురస్కరించుకొని "రుద్ర సంపుటిత సర్వ దోష, సర్వరోగ నివారణ గణపతి పాశుపతం అభిషేకం" కార్యక్రమం ఆదివారం సూరారం కాలనీలోని వాసవి ఆర్యవైశ్య సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు. సంఘం ప్రధాన కార్యదర్శి నిట్టల సుబ్రహ్మణ్య స్వామి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పంచామృతాలు, దూర్వాజలంతో గణపతికి అభిషేకం నిర్వహించి, వేద పండితుల నమక చమక సహిత పాశుపత మంత్రోచ్చారణల మధ్య గణపతి పాశుపతం పూజలను శాస్త్రోక్తంగా అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ సర్వ దోష, సర్వరోగ నివారణతో పాటు సమాజ శ్రేయస్సు కోసం లోకా సమస్తా సుఖినోభవంతు అనే భావంతో వేద విద్యార్థులు గణేశ్, విశ్వశ్రీ నాగేంద్ర, సమిత్, వేదాంత్ లు రుద్రం, వేదపఠనం చేయగా ఈ పూజలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం వితరణ చేయగా, భక్తులు భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. అనంతరం స్వయం ఉపాధికోసం ఒక మహిళకు పొయ్యి, పెనంను సంఘం తరపున విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ముఖ్య సలహాదారులు సర్వేపల్లి రమేష్ కమార్, హనుమంతరాయ శర్మ, ఉపాధ్యక్షులు చక్రధారి శ్రీరామశర్మ, గడ్డం రాంబాబు సంయుక్త కార్యదర్శులు హరి రాఘవేంద్ర, సింహచలం శ్రీధరచార్యులు, ప్రచార కార్యదర్శులు జగదీష్, శివభాస్కర్, కార్యవర్గ సభ్యులు దుర్గా నాగమోహన్, కనుపర్తి సాయిరాం, రమేష్ కులకర్ణి, చింతపట్ల వెంకటరమణాచార్యులు, మహిళా కార్యవర్గం సభ్యులు హైమ, జ్యోతి, లక్ష్మీ కుమారి, బండి సాయి సుందరి, సునీత, సభ్యులు పృత్యుంజయ శర్మ, గడ్డం గోవర్ధన్, ఉమాకాంత్ శర్మ,తదితరులు పాల్గొన్నారు.

## కావలి ఎడవల్లి లో కెనరా బ్యాంకు పునః ప్రారంభం

***శ్రీ శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోండి***

***కెనరా బ్యాంకు ప్రారంభం లో పాల్గొన్న జీఎం, ఆర్ఎం***





**అనుమసముద్రంపేట జనవరి 19 (వార్తాప్రభ)** పొదుపు మహిళలు పొదుపు రుణాలతో పాటు శ్రీ శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కెనరా బ్యాంకు జనరల్ మేనేజర్ పాండురంగ మితుంతయ్య ఆర్ఎం అడారి నాగరాజు పేర్కొన్నారు.ఏఎస్ పేట మండలం కావలి ఎడవల్లి గ్రామంలో పునర్నిర్మాణ పనులు చేసిన కెనరా బ్యాంకు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా తిరుపతి సర్కిల్ జనరల్ మేనేజర్ పాండురంగ మితుంతయ్య నెల్లూరు రీజనల్ మేనేజర్ అడారి నాగరాజు పాల్గొన్నారు.కావలి ఎడవల్లి కెనరా బ్యాంకు మేనేజర్ బి.తిలక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిఎం ఆర్ఎం లు పాల్గొన్నారు.ఈ మేరకు మేనేజర్ గ్రామస్తులు ఘనంగా వారికి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పునర్నిర్మాణం చేసిన బ్యాంకును అన్ని కౌంటర్లను వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజర్ తిలక్ మాట్లాడుతూ బ్యాంకు పరిధిలో 13,000 మంది ఖాతాదారులు ఉన్నారని తెలిపారు.అలాగే 125 కోట్ల టర్నోవర్ జరుగుతుందని పేర్కొన్నా రు. అగ్రికల్చర్ రుణాలుగా 53 కోట్లు గోల్డ్ రుణాలు 32 కోట్ల రుణాలు వివిధ పథకాల ద్వారా ఖాతాదా రులకు రుణాలు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే బ్యాంకు పరిధిలో సుమారు 200 పొదుపు సంఘాలు ఉన్నాయని వారికి విరివిగా రుణాలు అందజే యడం జరుగుతుందని పేర్కొన్నారు .అలాగే జీఎం మితుంతయ్య ఆర్ఎం నాగరాజు మాట్లాడుతూ ప్రతి కెనరా బ్యాంక్ ను కార్పొరేట్ స్థాయిలో ఏసి సౌకర్యంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఖాతాదారులకు మెరుగైన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.తక్కువ వడ్డీతో హౌసింగ్ రుణాలు పర్సనల్ రుణాలు విద్య రుణాలు వెహికల్ రుణాలు వ్యవసాయ రుణాలు గోల్డ్ రుణాలు మార్టేజ్ రుణాలను అందజేస్తున్నట్లు తెలిపారు.రైతుల కోరిక మేరకు బంగారు రుణాలను వడ్డీ కట్టి రెన్యువల్ చేసుకునే విధంగా అవకాశం



[illegible] పేర్కొన్నారు.సంవత్సరం లోపే రెన్యువల్ చేసుకోవాలని సూచించారు గోల్డ్ రుణాలు తీసుకున్న ఖాతాదారులు అందుకు సంబంధించి ఇన్సూరెన్స్ కట్టుకోవచ్చని సూచించారు.ఈ మేరకు రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఎస్ హెచ్ సి గ్రూపులకు అదనంగా శ్రీ శక్తి రుణాలు 50 వేల నుంచి 5 లక్షల రూపాయల వరకు తీసుకోవచ్చని తెలిపారు.అలాగే రైతులకు తాత్కాల్ రుణాలు అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఖాతాలో మినిమం బ్యాలెన్స్ లేకపోయినా చార్జెస్ పడవని పేర్కొన్నారు.ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు తమ బ్యాంకు నుండి తక్కువ రాయితీతో రుణాలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే డిపాజిట్ చేసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా తెలుగు యువత మాజీ అధ్యక్షులు గ్రామ నాయకులు ఏలూరి మాలాద్రి నాయుడు మాట్లాడుతూ కావలి ఎడవల్లి గ్రామంలో 1990 సంవత్సరంలో బ్యాంకు ప్రారంభించడం జరిగిందని అప్పటి నుంచి అంచలంచలుగా అభివృద్ధి చెందుతూ ప్రజలకు ఖాతాదారులకు విరివిగా రుణాలు అందజేస్తున్నాడంపై హర్షం వ్యక్తం చేశారు.అలాగే గతంలో పొగాకు బేరన్లకు ఐదు లక్షల రూపాయల వరకే రుణాలు ఇచ్చేవారని ప్రస్తుతం 7 లక్షలకు పెంచడంపై రైతులకు ఎంతో ఉపయోగంగా ఉందని అన్నారు.బ్యాంకు సిబ్బంది ఖాతాదారులతో ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ వారికి బ్యాంకు నుండి అవసరమైన పనులను ఇబ్బందులకు గురి చేయకుండా వెంటనే పరిష్కరిస్తూ ఉంటారని కొనియాడారు.ఈ సందర్భంగా జిఎం మితుంతయ్య ఆర్ ఎం నాగరాజులను శాలువాలు కప్పి బొకే అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో కావలి ఎడవల్లి బ్యాంక్ మేనేజర్ బి.తిలక్ జిల్లా తెలుగు యువత మాజీ అధ్యక్షులు ఏలూరి మాలాద్రి నాయుడు బ్యాంకు సిబ్బంది బ్యాంకు పరిధిలోని పొదుపు మహిళలు ఖాతాదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## "వార్త ప్రభకు" ఆదరణ.... నిజాలకు ఇది ఓ ఉదాహరణ.

***లోకంలో వార్త ఆగదు నిజం దాగదు.***

***జిల్లా మార్కెట్ డైరెక్టర్ ఈగ శ్వేతా ముదిరాజ్.***



**జవహర్ నగర్ జనవరి 19 (వార్తా ప్రభ):** వార్తా ప్రభకు ఆదరణ ఇది నిజాలకు ఓ ఉదాహరణ అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్కెట్ డైరెక్టర్ ఈగ శ్వేతా ముదిరాజ్ పేర్కొన్నారు. వార్తా ప్రభ 2026 కాలమాని ఆవిష్కరణను ఈగ శ్వేతా ముదిరాజ్ సోమవారం తన కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో నిజాలను నిర్భయంగా వెల్లడించే ఒక సాధనం వార్త పత్రిక లేనని ప్రపంచానికి నాలుగో అంతస్తు అయిన జర్నలిజాన్ని పెద్ద ఎత్తున తీసుకువెళ్లాల్సిన బాధ్యత నేటి యువత దేనని పిలుపునిచ్చారు. వార్తాపత్రికలు సమాజ అభివృద్ధికి తద్వారా దేశాభివృద్ధికి తోడ్పడుతూ విజ్ఞానంతో పాటు, వివేకాన్ని పంచడం అభినందనీయమన్నారు. వార్తాపత్రికలు ప్రతి ఒక్కరు చదవడం అలవాటు చేసుకోవాలని ఈ టెక్నాలజీ యుగంలో వార్తా పత్రికల ప్రాముఖ్యత ఎంతగానో పెరిగిందని కొనియాడారు. నిజాలను నిర్భయంగా రాసే వార్తాపత్రికలకు సమాజంలో ఎంతో గౌరవ మర్యాదలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి రాజు, జల్లా నరసింహ, సాయి రెడ్డి, ఉపేందర్ గౌడ్, రాజకుమార్, రంగయ్య, జగన్నాథం, మహేష్, నరేష్, కమలాకర్, యోగేష్, ప్రేమ్ రెడ్డి, రాంబాబు, నరసింహ, వార్తా ప్రభ జర్నలిస్టు అంబటి వెంకటేష్, ఇతర జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇర్ఫాన్ పాషాకు మిత్రుల సత్కారం



**ఇబ్రహీంపట్నం, జనవరి 19(వార్తా ప్రభ ప్రతినిధి):**ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ 2026 సంవత్సరానికి గాను జీవితకాల సాఫల్య అవార్డు గ్రహీత మొహమ్మద్ ఇర్ఫాన్ పాషాను ఆయన మిత్రులు ఘనంగా సన్మానించారు. అదేవిధంగా చిట్టి బొమ్మల రంగారావు భారతీయ జీవిత బీమా సంస్థలో విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్‌గా బెంగళూరుకు నియమితులైన సందర్భంగా, కప్పలదొడ్డి ప్రాంతానికి చెందిన మెడక విశ్వేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం రాష్ట్ర చేనేత కోశాధికారిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బల్లిపరు గ్రామానికి చెందిన దాసరి శివ నాగరాజును మచిలీపట్నం, కృష్ణా జిల్లాకు అసిస్టెంట్ ప్రభుత్వ న్యాయవాదిగా నియమించిన సందర్భంగా మిత్ర బృందం శాలువాలు, పూలమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. 1993ఉ94 బ్యాచ్ 10వ తరగతి కలిసి చదువుకున్న అనేక మంది ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, వైద్యులు, ఐటీ రంగ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, న్యాయవాదులు, రాజకీయ నాయకులు, విదేశాల్లో డాక్టర్లు, ఇంజనీర్లు, అలాగే ప్రముఖ వ్యాపారవేత్తలుగా స్థిరపడటం గర్వకారణమని తెలిపారు. తమ జీవితాలకు దారి చూపిన గురువులకు ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తూ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మిత్రులు మధుసూదన్ రావు, ఇస్మాయిల్, చాంద్ బాషా, నవీన్, రఫీ, బషీర్, మెట్ల గోపి, గణేష్, ప్రసాద్, బాసీద్ పుల్లయ్య, సుధీర్, నాగబాబు, శ్యామలరావు, మోహనరావు, బి.కె. సురేష్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల పరిరక్షణ కమిటీ' స్వచ్ఛంద సంస్థ మూసివేత



**హైదరాబాద్, జనవరి 19, (వార్తాప్రభ) :** తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు మానవ హక్కుల పరిరక్షణ కమిటీ వ్యవస్థాపకులు డాక్టర్ ఆర్. వి. లక్ష్మి ఒక ముఖ్యమైన ప్రకటన విడుదల చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా సామాజిక సేవలో కొనసాగుతున్న తమ స్వచ్ఛంద సంస్థను కొన్ని అనివార్య కారణాల వల్ల మూసివేస్తున్నట్లు ఆమె ప్రకటించారు.

**అనారోగ్య కారణాలతో నిర్ణయం** సంస్థ వ్యవస్థాపకురాలు డాక్టర్ ఆర్. వి. లక్ష్మి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సంస్థ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించలేకపోతున్నందున, జనవరి 18, నుండి సంస్థను శాశ్వతంగా మూసివేస్తున్నట్లు ఆమె వెల్లడించారు.

**గుర్తింపు కార్డులు చెల్లవు – ప్రజలకు విజ్ఞప్తి** సంస్థ మూసివేత నేపథ్యంలో డాక్టర్ ఆర్. వి. లక్ష్మి ఈ విషయాలను స్పష్టం చేశారు ఇప్పటివరకు సంస్థ తరపున ఎవరికైనా జారీ చేసిన ఐడీ కార్డ్స్ అపాయింట్‌మెంట్ లెటర్స్ లేదా ఇతర అధికారిక పత్రాలు ఇకపై చెల్లవని. సంస్థ పేరుతో ఎవరైనా కార్యకలాపాలు సాగిస్తే, వాటికి తమకు ఎటువంటి సంబంధం ఉండదని, ఆ పత్రాలు చెల్లవు అని ఆమె తెలియజేశారు.

**సంస్థ రిజిస్ట్రేషన్ వివరాలు:** ఈ ప్రకటన ఈ క్రింది రిజిస్ట్రేషన్ నంబర్లు కలిగిన సంస్థకు వర్తిస్తుంది : ఆత్మ బంధు పబ్లిక్ వెల్ఫేర్ ట్రస్ట్: GOVT OF INDIA RIGD. 09BK IV/21, CS -ADK NO – 1156.NITI AAYOG UNIQUE ID NO: TS/2021/0302177.ప్రజలు, సంబంధిత అధికారులు ఈ మార్పును గమనించవలసిందిగా ఆమె కోరారు. మరింత సమాచారం కోసం ఈ క్రింది నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.డా. ఆర్. వి. లక్ష్మి మానవ హక్కుల పరిరక్షణ కమిటీ, తెలంగాణ / ఆంధ్రప్రదేశ్.ఫోన్: 9553305221

## ఫేక్ ఫేస్‌బుక్ అకౌంట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

**మచిలీపట్నం జనవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణాజిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు పేరు ఫోటోలను ఉపయోగిస్తూ ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఫేక్ ఫేస్‌బుక్ అకౌంట్లు సృష్టించి, వాటి ద్వారా ప్రజలకు ఫ్రెండ్ రిక్వెస్టులు పంపిస్తూ, డబ్బులు కావాలని డిమాండ్ చేస్తున్నట్లు పోలీసు శాఖ అధికారుల దృష్టికి వచ్చింది. దీనితో అప్రమత్తమైన అధికారులు ప్రజలు ఎవరూ కూడా ఇటువంటి ఫేక్ అకౌంట్లను నమ్మవద్దని, ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బులు పంపవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ నగర డి.ఎస్.పి రాజా ఓ ప్రకటనను విడుదల చేశారు. ఇప్పటికే ఈ ఫేక్ అకౌంట్లపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించి, అకౌంట్లు సృష్టించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకునేందుకు ఉపక్రమించారు.ఇలాంటి ఫేక్ అకౌంట్లు లేదా అనుమానాస్పద సందేశాలు కనిపిస్తే, వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## ఘనంగా జాగృతి స్కూల్ అధినేత పానేం కిషోర్ బాబు పుట్టినరోజు వేడుకలు



**కైకలూరు జనవరి19 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం కైకలూరులోని జాగృతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ అధినేత పానేం కిషోర్ బాబు పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు జక్కుల విజయ్ కుమార్ మరియు రాష్ట్ర బీసీ నాయకులు కట్టా రాఘవులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి, శాలువాతో పానేం కిషోర్ బాబును సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనకు దీర్ఘాయుష్షు, ఉత్తమ ఆరోగ్యం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఆర్మీ సైనికులు జంగం డేవిడ్ రాజు, పాస్టర్ జక్రయ్య, టీడీపీ నాయకులు మనికొండ రాజారావు, ఈద రాంబాబు, అద్దంకి చంటి తదితరులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలు స్నేహపూర్వక వాతావరణంలో ఆనందోత్సాహాల మధ్య కొనసాగాయి.

## ప్రజాసేవ కోసం వస్తున్నా!!

***పేదోడిని... గెలిపించండి***

***ప్రజలే దేవుళ్ళు... ఆశీర్వదించండి***

***43వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి బండి రాము***



**పెద్దపల్లి/ గోదావరి ఖని: జనవరి 19 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రజాసేవ కోసం వస్తున్నా అని రామగుండం నగరపాలక సంస్థ 43వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి బండి రాము ప్రజలను విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం డివిజనులో తన అనుచరులతో కలిసి ప్రచారం నిర్వహించారు. పేదోడిని గెలిపించండి, ప్రజలే దేవుళ్ళు ఆశీర్వదించండి అని చేతులు జోడించి మరి ఓటర్లను విజ్ఞప్తి చేస్తున్నారు. డివిజన్ అభివృద్ధి కోసం ఇంటి సభ్యుడిగా నిత్యం అందుబాటులో ఉంటానని తెలియజేస్తున్నారు. యువకుడిగా మీ అందరికీ సుపరిచితమైన తనని గెలిపించాలని , సంపూర్ణ మద్దతు అందించాలని పెద్దవారికి పాదాభివందనం చేస్తూ ఓటును అభ్యర్థిస్తున్నాడు.

# గోపికా గీతం (తిరుప్పావై)

ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం (ఫలశ్రుతి – వ్రత ఫలం)
ముప్పదవ పాశురం:



వంగక్కడల్ కడైంద మాదవనై కేశవనై,
తింగళ్ తిరుముగత్తు చ్చెయిళైయార్ శెన్ఱిఱైంజి,
అంగప్పఱై కొండవాత్రై,
అణిపుదువై పైంగమలత్ తణ్తెరియల్ పట్టర్ పిరాన్ కోదై శొన్న,
శంగ తమిళ్ మాలై ముప్పదుం తప్పామే,
ఇంగు ఇప్పరిశురైప్పార్ ఈరిరండు మాల్వరైత్తోళ్,
శెంగన్ తిరుముగత్తు చ్చెల్వ త్తిరుమాలాల్,
ఎంగుం తిరువరుళ్ పెట్రు ఇన్బుఱువరెంబావాయ్ ?

భావ వివరణ:
ఎగిసిపడే అలల నడుమ, ఓడలతో నిండిన పాల సముద్రమును మథించి, దేవతలకు అమృతాన్ని ప్రసాదించిన శ్రీయదువంశ సంభూతుడైన మాధవుని (కేశవుని)... నాడు యాదవ కులంలో చంద్రకళల వలె విలసిల్లు, చక్కటి ఆభరణములు ధరించిన గోపికలు భక్తితో స్తుతించి, ఆ స్వామి అనుగ్రహాన్ని (పఱైని) పొందిన వైనాన్ని ఈ పాశురం వివరిస్తోంది.

అందమైన తామర పూల మాలలు దాల్చిన శ్రీ విష్ణుచిత్తుల వారి (పెరియాళ్వార్) కుమార్తె అయిన గోదాదేవి, సాక్షాత్తు ఒక గొల్లభామగా మారి వటపత్ర సాయిని సేవిస్తూ, ద్రవిడ భాషలో కావ్యప్రబంధముగా కూర్చిన ఈ "సంఘత్తమిళ్ మాలై" (ముప్పది పాశురాల మాల)ను ఎవరు ప్రతినిత్యము తప్పక అనుసంధిస్తారో...

అట్టి వారిని, నాలుగు భుజములు కలిగి, ఎర్రని తామరల వంటి నేత్రములు కలిగిన ఆ శ్రీమన్నారాయణుడు... ఆనాడు గోవర్ధనగిరి ఎత్తి యాదవులను ఏ విధముగా కాపాడెనో, అదే రీతిన ఈ భక్తులను కూడా కరుణించి, ఇహపరముల యందు ఎల్లరకును బ్రహ్మానందమును ఒసంగునుగాక.

సందేశం (ఫలశ్రుతి):
ఇది తిరుప్పావై గ్రంథానికి ముగింపు మరియు మంగళశాసనం.
అనుగ్రహ ప్రాప్తి: గొల్లభామలు ఏ విధంగా శ్రీకృష్ణుని సేవించి ఫలితాన్ని పొందారో, ఈ పాశురాలను చదివిన వారు కూడా అదే ఫలితాన్ని పొందుతారు.
ఆచార్య సంబంధం: గోదాదేవి (ఆండాళ్) నోటి నుండి వచ్చిన ఈ మాటలు వేదతుల్యమైనవి. వీటిని పఠించడం వల్ల సాక్షాత్తు లక్ష్మీనారాయణుల అనుగ్రహం కలుగుతుంది.
శాశ్వత ఆనందం: భగవంతుని దయ వల్ల భక్తులకు ఎక్కడ ఉన్నా ఆనందమే (ఇన్బుఱువర్) కలుగుతుంది.
ప్రార్థన: "ఆనాడు గోవర్ధనధారుడై తన వారిని రక్షించిన ఆ గోవిందుడు, ఈ వ్రతాన్ని ఆచరించిన, పఠించిన మనందరినీ సదా రక్షించుగాక."

// ఆండాళ్ తిరువడిగళే శరణం//
// స్వస్తి – గోవిందా ! గోవిందా !! //

-రచయిత: వై.ఎస్. యాదవ్,
చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.

# గుడివాడ టీడీపీ ఆధ్వర్యంలో.. స్వర్గీయ ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు

● వెనిగండ్ల ఫౌండేషన్, ఎన్టీఆర్ ట్రస్ట్‌ల ఆధ్వర్యంలో రక్తదాన & వైద్య శిబిరాలు..





**గుడివాడ,జనవరి 19 (వార్తాప్రభ) :** భౌతికంగా దూరమై 30ఏళ్ల గడిచిన, ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న అన్న ఎన్టీఆర్ తెలుగు జాతి గుండె చప్పుడని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కొనియాడారు. గుడివాడ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే రాము మరియు కూటమి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వర్ధంతి కార్యక్రమంలో భాగంగా బైపాస్ రోడ్డులోని పాదిభూమిలో వెనిగండ్ల ఫౌండేషన్ మరియు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో లెజెండరీ బ్లడ్ డొనేషన్ క్యాంప్, మెగా వైద్య శిబిరాలను నిర్వహించారు. గుడివాడలో రికార్డు స్థాయిలో 250 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదాతలకు ఎమ్మెల్యే రాము ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ప్రశంస పత్రాలను అందించారు. ఈ క్రమంలో మెగా వైద్య శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలను ఎమ్మెల్యే రాము పరిశీలించి.. పరీక్షలు చేయించుకున్న వారిలో అవసరమైన వారికి ఎన్టీఆర్ ట్రస్ట్ సమకూర్చిన మందులను పంపిణీ చేశారు. తొలుత ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే రాము, కూటమి నాయకులు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, పొట్లూరి రవి, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, టిడిపి నాయకులు లింగం ప్రసాద్, గోర్జి సత్యనారాయణ, గుత్తా చంటి, చేకూరు జగన్మోహన్రావు, అడుసుమిల్లి శ్రీనివాస్, కంచర్ల సుధాకర్, కొడాలి రామరాజు, పంద్రాజు సాంబయ్య, షేక్ ఇబ్రహీం, రఫీ, నెరుసు కాశీ, గోకవరపు సునీల్, కొత్త మురళీకృష్ణ, పట్టపు చిన్న, యార్లగడ్డ సుధారాణి, గొర్ల శ్రీలక్ష్మి, సిరిపురపు తులసీరాణి, వి.సంధ్య, వంగపండు ఆదినారాయణ, కొడమల గంగాధర్, నసకా సుబ్బారావు, సయ్యద్ జబీన్, మెరుగు మోజెస్, నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన టిడిపి నాయకులు, తెలుగు మహిళలు, తెలుగు యువత, పెద్ద సంఖ్యలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో చండీ హోమ పూజలు..

● హోమంలో పాల్గొన్న ఈ.వో యార్లగడ్డ వాసు -పద్మ దంపతులు, ఉభయదాత విస్సంశెట్టి కృష్ణ కిశోర్ దంపతులు..



**గుడివాడ,జనవరి 19 (వార్తాప్రభ) :** స్థానిక మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలోనీ కాలక్షేప మండపంలో భక్తులు విస్సంశెట్టి కృష్ణ కిషోర్ దంపతులు, దేవస్థానం అర్చకులు సహకారంతో శ్రీ చండీ హోమ పూజలు ఆదివారం వైభవంగా జరిగాయి. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించిన హోమ పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం, దేవస్థానం ధర్మకర్తల కమిటీ సభ్యులు భక్తులతో కలిసి హోమగుండంలో పూర్ణాహుతిని సమర్పించారు. లోక కళ్యాణార్థమే శ్రీ చండీ హోమ పూజలు నిర్వహించినట్లు దేవస్థానం ఈ.వో యార్లగడ్డ వాసు, ధర్మకర్తల కమిటీ చైర్మన్ సాయన రాజేష్ లు తెలిపారు. విశేషమైన మౌని అమావాస్య రోజు హోమ పూజలు వైభవంగా జరగడం సంతోషకరమన్నారు. భక్తుల సహకారంతో దేవస్థానంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. హోమ పూజల్లో ధర్మకర్తలు లోయ వాసు, పంచమర్తి శ్రీనివాసరావు, రమణమూర్తి, పోతురాజు, వీరమాచినేని శైలజ, విజయలక్ష్మి, శారద, దుర్గ భవాని, గణపతి శాస్త్రి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎన్ టి ఆర్ కు భారతరత్న ఇవ్వాలి

– కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు



**హనుమాన్ జంక్షన్,జనవరి 19 (వార్తాప్రభ) :** పేద ప్రజల ఆశాజ్యోతి, పేదల పాలిట పెన్నిధి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కు భారతరత్న ఇవ్వాలని కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. ఆదివారం ఎన్టీఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా హనుమాన్ జంక్షన్ కాకాని కళ్యాణ మండపంలో చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో ఎన్టీ రామారావు వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా కాకాని కళ్యాణ మంటపం లో ఉన్న ఎన్టీ రామారావు నిలువెత్తు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ పెట్టిన 9 నెలల్లోనే రాజ్యాధికారం పొంది దేశంలోనే చరిత్ర సృష్టించిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్ అని అన్నారు. మాక్స్ చట్టం తెచ్చి పాడి రైతుల అభివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీడ్ కమిటీ పిన్నమనేని లక్ష్మీ ప్రసాద్, వీరం రాంబాబు, మొవ్వా శ్రీనివాసరావు, ఎనికేపల్లి వెంకట నారాయణ, పామర్తి సత్యన్నారాయణ, కత్తుల జైరాజ, కళ్ళే వెంకటేశ్వరరావు, యలమంచిలి శ్రీరామ చంద్రమూర్తి, హనుమంతు నాగేశ్వరరావు, నందిగాం స్వామి, చలసాని రాజా, గుమ్మడి శేషగిరి రావు, సొంటి నాగరాజు, అక్కినేని రాఘవేంద్రరావు, గొంది శరత్ బాబు, మైనేని శోభన్ బాబు, యలమంచిలి శ్రీరామ్ పవన్ మరియు పాడి రైతులు విజయ డైరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాసవి జాగృతి క్లబ్ ఆధ్వర్యంలో బియ్యం బస్తాల అందజేత..



**గుడివాడ,జనవరి 19 (వార్తాప్రభ) :** వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఆదేశాల మేరకు గుప్పెడు బియ్యం పథకం కింద వాసవి జాగృతి క్లబ్ గుడివాడ వారి ఆధ్వర్యంలో ప్రతినెల అమావాస్య రోజు జరిపే కార్యక్రమాన్ని సోమవారం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో ప్రతినెల స్వామి వారి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం రోజున జరుగు అన్నదాన కార్యక్రమాన్ని నిమిత్తం 26 కేజీల బియ్యం బస్తాన్ని ఆలయ నిర్వాహకులకు కృష్ణాజిల్లా ఆర్యవైశ్య మహిళ విభాగ్ అధ్యక్షురాలు పోకూరి రాజేశ్వరి చేతుల మీదుగా శ్రీ పోకురి మోహన్ రావు కి 26 కేజీల బియ్యం బస్తాన్ని సభ్యులందరి సహకారంతో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు శేగు వెంకట ప్రసాద్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ శేగు బబిత కార్యదర్శి కంతేటి హరనాథ్ బాబు డిస్టిక్ కోఆర్డినేటర్ గాదె మోహన్ బాబు క్లబ్ సభ్యులు గోళ్ళ మధులత బచ్చు ఉమా మహేశ్వరరావు పాబోలు వీర వెంకట సత్యనారాయణ ఆర్యవైశ్య ప్రముఖులు శేగు రామరావు తాడికొండ నాగరాజు భాస్కర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ అభివృద్ధిలో మరో ముందడుగు

● జగన్నాథపురంలో బోటింగ్ అభివృద్ధిపై సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పరిశీలన



**కాకినాడ,జనవరి 19 (వార్తాప్రభ) :** కాకినాడ నగరాన్ని పర్యాటక–వినోద కేంద్రంగా తీర్చిదిద్దాలనే దిశగా సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మరో కీలక ముందడుగు వేశారు. బ్రిటిష్ పాలన కాలం నుంచే ప్రాధాన్యత కలిగిన కాకినాడను, 2014లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చామని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ స్మార్ట్ సిటీ పథకం కింద ప్రజల అభిప్రాయాలతో రూపొందించిన సమగ్ర ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపి, సుమారు రూ.1000 కోట్ల నిధులతో కాకినాడ నగరాభివృద్ధికి అవకాశం కల్పించిందని ఎమ్మెల్యే వనమాడి పేర్కొన్నారు. సోమవారం కాకినాడ నగరంలోని జగన్నాథపురంలో రెండు వంతెనల మధ్య ఉన్న ప్రాంతాన్ని నగర పాలక సంస్థ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బోటింగ్ అసోసియేషన్ అధ్యక్షులు బలరాం నాయుడుతో కలిసి బోటింగ్ అభివృద్ధిపై చర్చించారు. పర్యాటక, క్రీడా, వినోద వసతులతో పాటు భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని బోటింగ్ వంటి కార్యక్రమాలను విస్తరించాలనే ఆలోచనతో ఈ ప్రాంతాన్ని అనువైనదిగా గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే కాకినాడ పర్యాటక రంగానికి కొత్త ఊపొస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణకు పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే వనమాడి, అధికారులతో సమన్వయంతో పనులు త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, ఎస్.ఇ. పి. వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీచరణ్, ఇఈ ఆదినారాయణ, ఆర్కిటెక్ట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక అసమానతలపై కలం ఝుళిపించిన త్రిపురనేని..



**గుడివాడ,జనవరి 19 (వార్తాప్రభ) :** సాంఘిక సామాజిక అసమానతలపై కవిరాజు రామస్వామి తన కలాన్ని కత్తిలా ఝుళిపించారని ప్రముఖ సాహితీ వేత్త కోగంటి గాంధీబాబు పేర్కొన్నారు. భారతీ సమితి ఆధ్వర్యంలో స్థానిక శ్రీనివాస సెంటర్ లోని వీర బ్రహ్మం ఆలయంలో త్రిపురనేని– భావ విప్లవ సాహిత్యం పై సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథి పాల్గొన్న గాంధీబాబు మాట్లాడుతూ రామస్వామి రామాయణం భాగవతం భారతం పురాణాలపై వ్రాసిన వ్యాఖ్యాణాలు చేసిన ఉపన్యాసాలు ఆనాటి స్థితిగతులను అందులోని లోపాలు ప్రతికూలతలను తేటతెల్లం చేశాయని అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ నటులు బండారు రాధాకృష్ణ త్రిపురనేని వ్రాసిన ఓ నాటకంలోని సంభాషణలను వినిపించి సమ్మోహనులను చేశారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్ష కార్యదర్శులు డి ఆర్ బి ప్రసాద్, మోకా మాధవరావు, సీనియర్ సంపాదకులు వీర్ల శ్రీరామ్ యాదవ్, డా. శ్యాం కుమార్, ఎమ్.వి.జి ఆంజనేయులు, వి.వి. రాఘవాచారి, నూలు సాంబశివరావు అవిరినేని వెంకటేశ్వరరావు, చింతలూరి సత్యనారాయణ, ఎమ్ బాబురావు, వంగా వంశీ, ఎమ్మెస్వి సత్యనారాయణ బాబు, ఆర్ వి ఎల్ నరసింహారావు, లంకా సురేంద్ర, పి వి ఎన్ రాజకుమారి, పీటర్ తదితరులు పాల్గొన్నారు.

# మొదటి జత నేత్రాల సేకరణ

● వాసవి క్లబ్ వనిత విద్యపురి గుడివాడ వారి ఆధ్వర్యంలో..



**గుడివాడ,జనవరి 19 (వార్తాప్రభ) :** కపిలేశ్వరపురం పమిడిముక్కల గ్రామం నివాసి కంకిపాటి లక్ష్మీ సామ్రాజ్యం వృద్ధాప్యంతో మృతి చెందగా కంకిపాటి ఝాన్సీ గారి ద్వారా సమాచారం తెలుసుకున్న క్లబ్ పూర్వపు అధ్యక్షురాలు చలువాది లక్ష్మీ సురేఖ నేత్రదాన ప్రోత్సాహకులు జిల్లా జాయింట్ సెక్రెటరీ గాదె మోహన్ బాబు కి తెలియజేయగా వారు ఎల్వి ప్రసాద్ ఐ ఇనిస్ట్యూట్ టెక్నీషియన్ మహేష్ ద్వారా కార్నియాలు సేకరించారు ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు వేముల అనసూయ పూర్వపు అధ్యక్షులైన తాత రజనీకుమారి నూకల లక్ష్మీ శివ జ్యోతి శేగు బబిత రవ్వా గిరిజ జిల్లా సుధారాణి తదితరులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించాలి: కలెక్టరు ఆర్ మహేష్



**అమలాపురం,జనవరి 19 (వార్తాప్రభ) :** కోనసీమ జిల్లాకే తలమానికంగా సఖినేటిపల్లి మండలం అంతర్వేదిలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్ .మహేష్ కుమార్ అధికా రులకు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు కళ్యాణ ఉత్సవాల నిర్వహణపై మూడవ దఫా సమావేశం జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ భక్తుల సౌకర్యాలు త్రాగు నీరు బారికేడింగ్ మరుగుదొడ్లు, తాత్కాలిక షెడ్లు ఏర్పాట్లు క్యూలైన్లు, దర్శన ఏర్పాట్లు, వృద్ధులు వికలాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆర్టీసీ వారు భక్తుల రాక పోకల కొరకు 125 బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా స్థానికంగా ఉన్న ఐదు ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. వాహనాల పార్కింగ్ స్థలాల కేటాయింపు ట్రాఫిక్ నియంత్రణ, మార్గదర్శక బోర్డులు లైటింగ్ ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. భక్తుల రక్షణ, భద్రత కొరకు పోలీసు బందోబస్తు ప్రణాళిక రచించాలన్నారు. డ్రోన్ కెమెరాలు సీసీటీవీ నిఘా వ్యవస్థల నడుమ పర్యవేక్షణ చేపట్టాలన్నారు. అగ్నిమాపక శాఖ సన్నద్ధత ఏర్పాట్లు, 6 చోట్ల వైద్య శిబిరాలు, వైద్య సదుపాయాలు అంబులెన్సులు, అత్యవసర సేవలు అందుబాటులో ఉంచాలన్నారు. రథోత్సవం, కల్యాణోత్సవం, చక్రస్నానం, తెప్పోత్సవ ఈవెంట్లు ఘనంగా నిర్వహించాలన్నారు. సుమారు 380 పారిశుధ్య కార్మికులతో పారిశుధ్యం, శుభ్రత కొరకు చెత్త సేకరణ దంపింగ్ నిర్వహణ పక్కాగా నిర్వహించాలన్నారు. విద్యుత్ నిరంతరాయంగా సరఫరా తాగునీరు సరఫరా వంటి చర్యల ద్వారా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికార యంత్రాంగం పూర్తి సమన్వయం వహించాల న్నారు. విపత్తు నిర్వహణ కొరకు రెండు రాష్ట్రస్థాయి విపత్తుల స్పందన నిర్వహణ బృందాలు నియమించామన్నారు. దేవదాయ శాఖ, పోలీసు, ఆర్టీసీ, వైద్య, శాఖల మధ్య మరింత సమన్వయం అవసరమన్నారు. ప్రచారం సమాచార వ్యవస్థ భక్తులకు అవసరమైన సమాచారం కోసం అనౌన్స్‌మెంట్లు, హెల్ప్ డెస్కులు, రెండు కమాండ్ కంట్రోల్ రూమ్ లు నిర్వహించాలన్నారు. ఈ ఆధ్యాత్మిక కేంద్రంలో భక్తుల రక్షణ, అన్నదానం, దర్శన ఏర్పాట్లు, సాగర సంగమ ప్రాంతంలో భద్రతా ప్రణాళిక 1300 మంది పోలీసులతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా మహోత్సవం జరగాలని సూచించారు. గతంలో ఉత్పన్నమైన సమస్యలు పునరావృతం కాకుండా అధికారులు తమ అనుభవాన్ని జోడించి ప్రశాంత వాతావరణంలో కళ్యాణోత్సవాలు విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టరు నిశాంతి, డిఆర్ఓ కే. మాధవి, ఆర్డిఓలు పి. శ్రీకర్, దేవరకొండ అఖిల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# 22,23 తేదీలలో చందాపురం మస్తాన్ బాబా దర్గా షరీఫ్ ఉత్సవాలు



**నందిగామ,జనవరి 19 (వార్తాప్రభ) :** పట్టణ శివారు చందాపురం గ్రామం వద్ద గల"హజరత్ సయ్యద్ బాలే మస్తాన్ షా వలి(ర.అ)"వారి 41 వ ఉర్సు మహోత్సవములు గురు, శుక్రవారాలలో జరగనున్నాయని దర్గా కమిటీ అధ్యక్షులు షేక్ మస్తాన్ (పితాన్ మేస్త్రి) సోమవారం తెలిపారు. 22వ తేదీ గురువారం దర్గా షరీఫ్ ముజావర్ సయ్యద్ సర్దార్ ఇంటి వద్ద నుండి దర్గా కమిటీ గౌరవ అధ్యక్షులు, పట్టణ ప్రముఖ న్యాయవాది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు కౌన్సిల్ షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో సన్నాయి మేళాలతో "గంధం" ఊరేగింపు ప్రారంభమవుతుందని తెలియజేశారు. అదేవిధంగా 23వ తేదీ శుక్రవారం సాయంత్రం దర్గా షరీఫ్ వద్ద హజ్రత్ వారి "దీపారాధన" కార్యక్రమం దర్గా కమిటీ సభ్యులు మొహమ్మద్ బాజీ, ఎండి మహమూద్, షేక్ ఇమామ్ హుస్సేన్, షేక్ సమీర్ తదితరుల పర్యవేక్షణలో జరుగుతుందని పితాన్ మేస్త్రి తెలియజేశారు.

# లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో క్రికెట్ పోటీలు ప్రారంభం

-జె.ఎన్.టి.యూ.కె.సెంట్రల్ జోన్ క్రికెట్ (పురుషులు)పోటీలకు అతిధ్యం ఇచ్చిన కళాశాల



**మైలవరం,జనవరి 19 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జనవరి 19 నుంచి 22 వ తేదీ వరకు నాలుగు రోజులపాటు జరగనున్న జె.ఎన్.టి.యూ.కె. సెంట్రల్ జోన్ క్రికెట్ (పురుషులు) పోటీలను కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు సోమవారం ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ పోటీల లో మొత్తమ్ 51 కళాశాలలకు చెందిన టీం లు పాల్గొంటున్నాయని, 50 మ్యాచ్ లలో 8 మ్యాచ్ లకు ఆతిధ్యం ఇవ్వటం ఆనందంగా ఉందన్నారు. ఈ అవకాశం ఇచ్చిన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్, డైరెక్టర్ లకు స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డా.శ్యాంకుమార్, డా.రాజు హర్షంవ్యక్తం చేశారు. క్రీడలను ప్రోత్సహించడం లో యల్ బి ఆర్ సి ఈ యజమాన్యం ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్ మొత్తాన్ని నిర్వహిస్తున్న డా.ఎన్ .వి.రాజ్ కుమార్ ని కళాశాల హనరరీ చైర్మన్ లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డి, ప్రెసిడెంట్ జి.శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి అభినందించా రు.

# సంపద సృష్టి లేదు జడ్పీటీసీ, ఎంపీటీసీలకు గౌరవ వేతనాలు లేవు

– ఎంపీపీ గద్దల మల్లయ్య




**విస్సన్నపేట,జనవరి 19 (వార్తాప్రభ) :** సంపద సృష్టిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇప్పటివరకు జడ్పీటీసీ,ఎంపీటీసీలకు గౌరవ వేతనాలు ఇవ్వలేదని ఎంపీపీ గద్దల మల్లయ్య అన్నారు. సంక్రాంతి కానుకగా ఇస్తారని అనుకున్నామని సంపద సృష్టి జరగలేదన్నారు.

# నిరు పేదలకు అత్యధికంగా ఇళ్ల పట్టాలు పంచిన మహానుభావుడు పాలడుగు వెంకట్రావు - మంత్రివర్యులు కొలుసు పార్థసారధి





**నూజివీడు,జనవరి 19 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా నూజివీడు టౌన్ రాజీవ్ సర్కిల్ వద్ద నిర్మించిన మాజీ మంత్రి స్వర్గీయ పాలడుగు వెంకట్రావు విగ్రహ ఆవిష్కరణ చేసిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి.మాట్లాడుతూ నూజివీడు అనగానే గుర్తుకొచ్చేది పాలడుగు వెంకట్రావు అని గుర్తుచేశారు. నాడు మంత్రి గా ఉన్న అనతి కాలంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు అత్యధికంగా ఇళ్ళ పట్టాలు పంచిన మహానుభావుడని గుర్తుచేశారు. తమ జీవితాంతం పేద ప్రజల ఉన్నతి కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని అన్నారు.నూజివీడు నియోజకవర్గంలో ఎక్కువ శాతం అటవీ భూముల ఉండడంతో వ్యవసాయ సాగు కోసరం పేదలకు పట్టాలు ఇవ్వమని ప్రభుత్వంతో పోరాడిన గొప్ప వ్యక్తి వెంకట్రావు అన్నారు.నాడు నూజివీడు పట్టణానికి ఇండోర్ స్టేడియం తెచ్చిన వ్యక్తి అని గుర్తుచేశారు. నేడు సుమారు. రూ.1.80 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని త్వరలో అందరికీ అందుబాటులో ఉంటుందని గుర్తుచేశారు.ఆయన శిష్యులు అనేక మంది ఉన్నత పదవుల్లో ఉన్నారని వారి కోరిక మేర విగ్రహాన్ని అవిష్కరించామని తెలిపారు. ఆయనతో నాకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు.నాడు మల్లవల్లి పారిశ్రామిక పార్క్ రావడానికి నావంతు కృషి ఉందని వెంకట్రావు గారి ఆలోసన అంతా నూజివీడు అభివృద్ధి పైనే ఉండేదని గుర్తుచేశారు.తమ జీవితాంతం పేద ప్రజలకు అభివృద్ధి కోసం పోరాడిన వ్యక్తిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సి, ఎచ్, దుర్గాప్రసాద్, వైస్ చైర్మన్ పి, వెంకట్రావు, పార్టీ మండల అధ్యక్షులు, వేణు, రఘు, మధు, సాయి, ఇళయరాజా,శ్రీను, చందు, సతీష్,కూటమి నాయకులు, వెంకట్రావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువతి మృతి



మృతి చెందిన సురేఖ (ఫైల్ ఫోటో)

**జి.కొండూరు,జనవరి 19 (వార్తాప్రభ) :** తల్లి మందలించిందని కుమార్తె మనస్థాపానికి గురై గడ్డి ముందు సేవించి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జి.కొండూరు మండలంలోని మునగపాడు గ్రామంలో జనవరి 10 వ తేదీ చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మునగపాడు గ్రామానికి చెందిన ధరణికోట సురేఖ డిగ్రీ చదువుతోంది. చదువులో వెనకపడుతుందని తల్లి మందలించ డంతో సురేఖ మనఃస్థాపానికి గురై గడ్డి మందు సేవించింది.అపస్మారక స్థితిలో ఉన్న సురేఖను తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ ఈనెల 19వ తేదీ సోమవారం సురేఖ మృతి చెందింది.ఆమె తండ్రి ధరణికోట సుధాకర్ ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై సతీష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తక్షణమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయండి

- పేదవాడి ప్రాణాలతో చెలగాటాలు వద్దు
- 24 వేల జనాభా ఉన్న జగ్గంపేట పట్టణం, రాజపూడి గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై ఆధారపడడం ఏంటి...?
- వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం



**జగ్గంపేట,జనవరి 19 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా జగ్గంపేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేకపోవడం చాలా విచారించదగ్గ విషయ మని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం అన్నారు. గత వైసీపీ పాలనలో జగ్గంపేట పట్టణంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను గండేపల్లి మండలం జెడ్ రాగంపేట పంచాయతీ పరిధిలోనికి తరలించ కపోయారని, జగ్గంపేట పట్టణానికి కనీసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేక ఇక్కడ ప్రజలు వైద్యానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 24 వేల జనాభా ఉన్న మండల కేంద్రమైన జగ్గంపేట పట్టణం, పక్కనే ఉన్న రాజపూడి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై ఆధారపడడం ఏంటని ప్రశ్నించారు. తక్షణమే జగ్గంపేటకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండు చేశారు. లేనిపక్షంలో ప్రజలు వైద్యానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలి యజేశారు.గతంలో జగ్గంపేట పట్టణంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రాంగణంలోనైనా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ ని సత్కరించిన దాసరి సంఘసంక్షేమం అధ్యక్షులు



**నందిగామ,జనవరి 19 (వార్తాప్రభ) :** ఆదివారం తిరుపతిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దాసరి సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశంలో పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు, దాసరి సంఘ డైరెక్టర్ మనబోతుల శ్రీరాములు ను రాష్ట్ర సంఘం అధ్యక్షులు పలనాటి రామోజీ, తిరుపతి మాజీ శాసన సభ్యురాలు మన్నూరి సుగుణమ్మ లు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ అన్న నందమూరి తారకరామారావు పిలుపు అందుకుని ఆవిర్భావం నుండి పార్టీ పటిష్టతకై కృషి చేస్తున్నానని అన్నారు. పార్టీకి తాను చేస్తున్న సేవలను గుర్తించిన అధిష్టానం తనకు సముచిత స్థానం ఇచ్చి గౌరవించినందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రివర్యులు నారా లోకేష్ బాబు మరియు నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య లకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.చివరి క్షణం వరకు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని శ్రీరామ్ భావోద్వేగం తో ప్రసంగించారు.

## పల్నాడు లో రెండు కుటుంబాల మధ్య గొడవలు మాత్రమే...

- వైసిపి రాద్ధాంతం చేయడం సిగ్గుచేటు....
- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్లరమేష్ ..



**అమరావతి,జనవరి 19 (వార్తాప్రభ) :** పల్నాడులో జరిగింది రెండు కుటుంబాల మధ్య గొడవ దాన్ని పార్టీకి, కులాలకు అంటగట్టడం నీ ఏడుపుగొట్టు తనానికి నిదర్శమని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికారి ప్రతినిధి పాతర్లరమేష్ మండిపడ్డారు. రాష్ట్రంలో 5 ఏళ్ల నీ దుష్ట పాలనలో పల్నాడును వల్లకాడు చేశాడరని ప్రజలెవరూ మర్చిపోలేదు జగన్ రెడ్డి అని ఆయన విమర్శించారు. పట్టపగలు నడిబజారులో కత్తులతో పీకలు కోసిన హంతకులకు ఎంపీపీ పదవులు ఇచ్చావు కాదా, మారణాయుధాలు, కర్రలతో దాడులకు తెగబడ్డ రౌడీ మూలకు మున్సిపల్ చైర్మన్‌గా అవకాశం కల్పించావని ఆయన విమర్శించారు. పల్నాడులో నువ్వు రక్తం పారించావు. మేం కృష్ణా నీళ్లు పారిస్తున్నామని ఆయన తెలిపారు. పల్లెల్లో పగలు, ప్రతీకారాలకు నువ్వు ఆజ్యం పోశావు. మేం పచ్చని పైర్లకు ప్రాధాన్యం ఇస్తున్నామని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు మాత్రమే అర్హులని, ఆ పదవికి నువ్వెప్పుడూ అనర్హుడివేనని ఆయన విమర్శించారు.

## రమణారావు ఆధ్వర్యంలో ముద్రగడను కలిసిన వైసీపీ నాయకులు



**అమలాపురం,జనవరి 19 (వార్తాప్రభ) :** డా.బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు సోమవారం ముద్రగడ పద్మనాభంని ముద్రగడ గిరిబాబుని మర్యాద పూర్వకంగా అయిన స్వగృహం నందు కలిసి ఘనంగా సన్మానించారు. అమలాపురం నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకులు కుంచే రమణారావు అధ్వర్యంలో వైసీపీ స్టేట్ ఎక్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ కుడుపూడి భరత్ భూషణ్,వేగిరాజు సాయిరాజు,తోట శ్రీను, బెజవాడ సత్తిబాబు, భీమనపల్లి గ్రామ సర్పంచ్ పెయ్యిల రాజ్ కుమార్, ఉప్పలగుప్తం మండల వైసీపీ ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజ్,ఈదరపల్లి మాజీ సర్పంచ్ నక్కా సంపత్ కుమార్, అల్లవరం మండల యువజన నాయకులు దేవరపల్లి నరేష్ నేరేడుమెల్లి శ్రీనివాసరావు,ఎం?. వినోద్,పరమట రాజేష్,ముత్తాబత్తుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవతా గుడివాడ అధ్వర్యంలో అన్నదానం



**గుడివాడ,జనవరి 19 (వార్తాప్రభ) :** సోమవారం స్థానిక కర్ల కోటేశ్వరరావు వృద్ధాశ్రమంలో గూడపాటి విజయలక్ష్మి జ్ఞాపకార్థం కానూరి గీత నేతృత్వంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అదే రీతిగా చౌదరి పేట లోని శిరీష ఫౌండేషన్ వికలాంగుల స్కూల్లో అన్నదాన కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులైన గూడపాటి వెంకటేశ్వరరావు మనుమడు గూడపాటి వెంకటకృష్ణా రావు భార్య విజయలక్ష్మి దశదిన కార్యక్రమంలో భాగంగా ఉమెన్స్ కాలేజీ వద్ద గల శిరీష వికలాంగుల స్కూలులో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కృష్ణాజిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ సమన్వయ కమిటీ చైర్మన్ పొట్లూరి వీర శేషగిరిరావు చైర్మన్ వేణుగోపాలరావు ఉమ్మడికృష్ణాజిల్లా పర్యావరణ కమిటీ చైర్మన్ దండమూడి జయలక్ష్మి జాయింట్ సెక్రెటరీ మోహన్ రావు కోశాధికారి రాధాకృష్ణ కార్యవర్గసభ్యుడు వీర లక్ష్మయ్య డైరెక్టర్ పావని ప్రసాద్ బలరాం సాంబశివరావు శైలజ తదితర సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## అట్టహాసంగా ప్రారంభమైన జాతీయస్థాయి అండర్ -14 బాలికల కబడ్డీ పోటీలు





**గుడివాడ,జనవరి 19 (వార్తాప్రభ) :** స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఈ నెల 23 వరకు 5 రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య అండర్ 14 బాలికల కబడ్డీ పోటీలు సోమ వారం సాయంత్రం నాడు హోమియోపతి కళాశాల వద్ద నుండి గంగిరెద్దులు, కోలాట నృత్యాలతో అన్ని రాష్ట్రాల బాలికల జట్ల ర్యాలీని స్థానిక శాసన సభ్యులు వెనిగండ్ల రాము, క్రీడా జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ర్యాలీ గుడివాడ స్టేడియం చేరుకుని జ్యోతి ప్రజ్వలన అనంతరం క్రీడా పతాకాన్ని అతిథులు ఎగురవేశారు. అతిథుల శాల్యూట్ చేస్తుండగ 27 రాష్ట్ర జట్లు మార్చి ఫాస్ట్ చేసాయి. ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణి కీరణ్మయి క్రీడా ప్రార్ధన చేసింది. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి, ఇంచార్జ్ మంత్రి వాసం శెట్టి సుభాష్, శాప్ చైర్మన్ అనిమి రావినాయుడు, ప్రభుత్వ చీఫ్ విప్, గన్నవరం శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, కృష్ణా జిల్లా విద్యాశాఖ అధికారి యు.వి సుబ్బారావు, రాష్ట్ర పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి భానుమూర్తి, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరావు, గిడంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరావు, యన్ టి ఆర్ స్టేడియం కమిటీ వైస్ చెర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి రంగప్రసాద్, రాష్ట్ర కబడ్డీ సంఘం మాజీ కార్యదర్శి కేపి రావు, కృష్ణా జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శులు మత్తి అరుణ, గంప రాంబాబు, పోటీల కార్యనిర్వాహక కార్యదర్శి సింహాద్రి గంగాధర్ తదితరులు హాజరైనారు. తొలుత తెలంగాణ నవోదయ విజ్ఞాన్ సంఘటన జట్ల మధ్య పోటీ జరిగింది.

## రామానుజన్ టాలెంట్ టెస్ట్ లో కొమ్మారెడ్డి విద్యార్థుల ప్రతిభ..



**కృత్తివెన్ను,జనవరి 19 (వార్తాప్రభ) :** అక్టోబర్ 2025 లో రామానుజన్ ఎడ్యుకేషనల్ సొసైటీ రామచంద్రపురం కోనసీమజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారిచే నిర్వహింపబడిన 36 వ జాతీయ గణిత ప్రతిభ పరీక్ష - 2025 నందు కొమ్మారెడ్డి స్కూల్ విద్యార్థులు పాల్గొని వివిధ స్థాయిలలో ప్రతిభ చూపారు. వీరిలో 3 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు గల విద్యార్థులు పాల్గొనగా వారిలో 3 వ తరగతి నుండి 8 వ తరగతి వం-కు తరగతుల వారీగా ప్రథమ, ద్వితీయ స్థానాలు, 9, 10 వ తరగతులలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు షీల్డ్ మరియు నాలెడ్జ్ బుక్స్ ను, సర్టిఫికేట్లను అందజేశారు. వీరితో పాటు మొత్తం 26 మంది విద్యార్థులకు సర్టిఫికేట్లను అందించడం జరిగింది. తరగతుల వారీగా ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులు 3 వ తరగతి :- డి. తేజ శ్రీ -- ప్రథమ స్థానం కె. హేమ -- ద్వితీయ స్థానం 4 వ తరగతి :- బి. దేవి శ్రీ -- ప్రథమ స్థానం యం.తన్మయ్ -- ద్వితీయ స్థానం కె. సర్వఘ్ను వైష్ణవి - ద్వితీయ స్థానం 5 వ తరగతి :- కె. తారక రామాంజనేయులు -- ప్రథమ స్థానం ఆర్. కిన్వశ్రీ -- ద్వితీయ స్థానం 6 వ తరగతి :- కె. వేదాన్షీ -- ప్రథమ స్థానం బి. భావన -- ద్వితీయ స్థానం 7 వ తరగతి :- ఎ.బి. షబీనా-- ప్రథమ స్థానం జె. మోక్ష శ్రీ -- ద్వితీయ స్థానం 8 వ తరగతి :- యస్. షాలినీ-- ప్రథమ స్థానం జి. కార్తికేయ -- ద్వితీయ స్థానం 9 వ తరగతి :- బి. హెచ్. యస్. ఆదిత్య - ప్రథమ స్థానం 10 వ తరగతి :- ఎ. పావని దుర్గ - ప్రథమ స్థానం ఈ విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ , స్కూల్ సెక్రెటరీ మరియు కరెస్పాండెంట్ కె. యస్. వి. జి. శోభ , కొమ్మారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ కొమ్మారెడ్డి చైతన్య , డైరెక్టర్ & వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరణి, ప్రధానోపాధ్యాయుడు ఎన్.శ్రీనివాసరావు , ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్ధిని, విద్యార్థులు అభినందించారు.

## చెన్నూరు హై స్కూల్ లో యర్రంశెట్టి యాగమరావు స్మారక కళావేదిక ప్రారంభం



**పెడన,జనవరి 19 (వార్తాప్రభ) :** నియోజవర్గం లోని పెడన మండలం చెన్నూరు గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్లో యర్రంశెట్టి యాగమరావు స్మారక కళావేదికను సోమవారం నాడు స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ భీమవరం శాసనసభ్యులు పులవర్తి రామాంజనేయులు ప్రారంభించారు. యాగమ రావు ఇదే పాఠశాలలో విద్యను అభ్యసించడంతోపాటు పి ఇ టీ గా విధులు నిర్వహించి ఇక్కడే పదవి విరమణ చేశారు. ఈ నేపథ్యంలో ఆయన స్మారకార్థం ఇక్కడ కళావేదికనుకుమారుడు సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు నిర్మించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె ఎస్ ఎస్ ఆర్ ఆంజనేయులు అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో శాసనసభ్యులు మాట్లాడుతూ విధి నిర్వహణ పట్ల యాగమరావు చూపిన అంకిత భావాన్ని ప్రశంసించారు. పాఠశాల స్టాఫ్ సెక్రటరీ డి రాంబాబు సభా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నగేష్ టిడిపి పార్లమెంటరీ కమిటీ సంయుక్త కార్యదర్శి ఉమ్మడిశెట్టి శ్రీరామమూర్తి గంధం గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## నందమూరి కృష్ణ ప్రసాద్ ను పరామర్శించిన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



**హనుమాన్ జంక్షన్,జనవరి 19 (వార్తాప్రభ) :** వీరవల్లి మాజీ సర్పంచ్ నందమూరి కృష్ణ ప్రసాద్ మాతృమూర్తి సీతాలక్ష్మి ఇటీవల మ-రణించారు. కృష్ణ ప్రసాద్ ను పరామర్శించేందుకు విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సోమవారం ఉదయం వీరవల్లి వచ్చారు. సీతాలక్ష్మి చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.కలపాల శ్రీధర్,వేగిరెడ్డి బాలాజీ, చిలకపాటి పండు,కొల్లి బుజ్జి, కాకుల శ్రీనివాసరావు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం..

–చల్లపల్లి ఎస్ఐ డి.దుర్గా ఆంజనేయులు.



**చల్లపల్లి/అవనిగడ్డ,జనవరి 19 (వార్తాప్రభ) :** శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం గా ప్రజలకు ఫ్రెండ్లీ పోలీస్ అందిస్తామని చల్లపల్లి ఎస్ఐ డి.దుర్గా ఆంజనేయులు అన్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా చల్లపల్లి ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ,అందరి సహకారంతో మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి దిశగా మరో కీలక అడుగు

–రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు



**కాకినాడ,జనవరి 19 (వార్తాప్రభ) :** రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించాలనే లక్ష్యంతో ప్రపంచ ఆర్థిక వేదికలపై ఆంధ్రప్రదేశ్ స్వరం మరింత బలంగా వినిపించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దావోస్?కు బయలుదేరారు. ఈ సందర్భంగా ఢిల్లీలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు సీఎం చంద్రబాబుకి ఆత్మీయ వీడ్కోలు పలికారు. దశాబ్దాల క్రితమే ప్రపంచ ఆర్థిక వర్గాల్లో "దావోస్ మ్యాన్" గా గుర్తింపు పొందిన విజనరీ లీడర్ చంద్రబాబు, గత ఏడాది దావోస్ 2025లో నిర్వహించిన కీలక చర్చల ద్వారా విశాఖపట్నంలో వి15 బిలియన్ల గూగుల్ ఏఐ హబ్ వంటి చారిత్రాత్మక పెట్టుబడులకు పునాది వేశారు.ఇప్పుడు దావోస్ 2026 పర్యటనతో ఆంధ్రప్రదేశ్?లో మరిన్ని ఏఐ హబ్‌లు, క్లీన్ ఎనర్జీ, అడ్వాన్స్?డ్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో సరికొత్త అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే దిశగా ఆయన అడుగులు వేస్తున్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర పారిశ్రామిక రంగానికి ఈ పర్యటన మరో మైలురాయిగా నిలువనుందని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పేర్కొన్నారు.రాష్ట్ర అభివృద్ధి గ్లోబల్ వేదికపై మరింత వేగం పుంజుకుంటుందని ఆయన ఆసభావం వ్యక్తం చేశారు.

## చట్టాన్ని అతిక్రమిస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదు..

–ఘంటసాల ఎస్ఐ వేమన చందన.



**ఘంటసాల/అవనిగడ్డ,జనవరి 19 (వార్తాప్రభ) :** చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని ఘంటసాల ఎస్ఐ వేమన చందన హెచ్చరించారు.సాధారణ బదిలీల్లో భాగంగా ఘంటసాల ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన చందన స్థానిక పోలీస్ స్టేషన్లో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ బెల్ట్ షాపుల నియంత్రణకు కృషి చేస్తానన్నారు. క్షేత్రస్థాయిలో మహిళా పోలీసులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఘంటసాల మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులు సమన్వయంతో పని చేయాలన్నారు. గ్రామాల్లోని సచివాలయాల పరిధిలో ఏమి జరిగిన మహిళా పోలీసులు వెంటనే సమాచారం ఇవ్వాలని సచివాలయ మహిళా పోలీసులను ఆదేశించారు. ఘంటసాల ప్రధాన సెంటర్ తో పాటు ప్రధాన గ్రామాల్లో ట్రాఫిక్ సమస్య పరిష్కరిస్తానన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ డ్రైవింగ్ చేస్తే చర్యలు తప్పవన్నారు. పేకాట, కోడి పందాలు, జూదాలు, చిత్తులాట ఇతర అసాంఘీక కార్యకలాపాలు నిర్వహిస్తే సంబంధిత వ్యక్తుల పై చట్టపర మైన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్టేషన్కు వచ్చే బాధితులకు చట్టానికి లోబడి న్యాయం జరిగేందుకు కృషి చేస్తానన్నారు. అందరి సహకారంతో ఘంటసాల మండలంలో శాంతి భద్రతలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా తమ సిబ్బందితో కలసి తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ సందర్భంగా మహిళా సిబ్బంది ఆమెకు మొక్కను బహుకరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వి.నాగేశ్వర రావు, కానిస్టేబుల్స్, హోమ్ గార్డులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188